అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 02 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	42.0	23.2
సూర్యాపేట	43.6	33.1
యాదాద్రిభువనగిరి	42.0	24.0

భువనగిరి చెరువు కట్ట నుండి ఎల్లమ్మగుడి వరకు సర్వీస్ రోడ్డును వెడల్పు చేయాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి చెరువు కట్ట నుండి ఎల్లమ్మ గుడి వరకు ఉన్న సర్వీస్ రోడ్ ను వెడల్పు చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి చెరువు కట్ట నుండి ఎల్లమ్మ గుడి వరకు ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం నాగేశ్వరా చారీకి వినతిపత్రం అందజేశారు. ఈ కారిక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఎడ్ల నరేష్, కొలిపాక బాలు, జగన్ మెహన్ రెడ్డి, జంగా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రియాజ్ ఉద్దీన్ పాల్గొన్నారు

దశాబ్దాల పోరాట ఫలితం...

౯ఏండ్ల తెలంగాణ



'ప్రత్యేక తెలంగాణ'... ఈ ఒక్క ఆకాంక్షే ఎంతో మందిని కదిలించింది. పోరాటానికి ఊపిరి పోసింది.. నవ తరాన్ని తట్టిలేపింది. భావజాలవ్యాప్తి దశ నుంచి...బలమైన దశకు చేరేలా బాటలు వేసింది. విద్యార్థుల పోరాటం.. అమరవీరుల త్యాగ ఫలంతో.. ఆరు దశాబ్దాల ఆకాంక్ష నిజమైంది. జూన్ 2, 2014న ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది.

నవ తెలంగాణ -నల్లగొండ

నీళ్లు, నిధులు, నియామకాలు... ఇదే ప్రత్యేక తెలంగాణ ఉద్యమ ట్యాగ్ లైన్..! 1969 పోరాటం నుంచి... మలి దశ తెలంగాణ పోరాటం వరకూ ఈ నినాదమే ఉద్యమానికి ఊపిరైంది. 5 దశాబ్దాలకు పైగా కాలం గడిచిపోయింది. కేసీఆర్ దీక్షతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఊరు వాడ ఒక్కటై ముందుకుసాగింది. ప్రజల ఆకాంక్షతో దిగివచ్చిన కేంద్రం ప్రత్యేక తెలంగాణను ప్రకటించింది. జూన్ 2, 2014న ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.

జూన్ 2 న ప్రకటన..

తెలంగాణ బిల్లుపై ఉమ్మడి ఆంధ్రప్రదేశలో చర్చ జరిగింది. బిల్లును వ్యతిరేకిస్తూ అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. కానీ, వివిధ పార్టీల మద్దతుతో రాజ్యసభ, లోక్‌సభల్లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది. జూన్ 2న ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. ఈ మేరకు గెజిట్ విడుదలైంది. నాటి నుంచి జూన్ 2ను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

ఎన్నో సంస్కరణలు ..అనూహ్యమైన ప్రగతి

తెలంగాణ ఏర్పాటు తరువాత అనేక ఇబ్బందులు ఎదుర్కొక తప్పదన్న అనుమానాలు ఉండేవి. కానీ వాటన్నింటిని పటాపంచలు చేస్తూ అనూహ్యమైన ప్రగతిని సాధించింది తెలంగాణ. కరెంట్ కోతలతో తల్లడిల్లిన తెలంగాణ.. ఇవాళ 24 గంటల పాటు నిరంతర విద్యుత్ ను అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచింది. అత్యంత వేగంగా వద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. లక్షల కోట్ల రూపాయలతో కూడిన పరిశ్రమలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు వ్యవసాయ రంగ చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. పెట్టుబడి సాయంతో ఏకరానికి రూ. 5వేల రూపాయలు అందిస్తున్నారు.

10జిల్లాల నుండి 33 జిల్లాలకు...

ఇవాళ స్వరాష్ట్రంలో భారీ ప్రాజెక్టులకు వేదికైంది. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు నెలకొల్పడం జరిగింది. తద్వారా వ్యవసాయ రంగానికి సాగు నీరు అందించే ప్రయత్నం జరిగుతుంది. ఇక తెలంగాణలో వరి ధాన్యం ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఒక దశలో దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. కొత్త జిల్లాల ఏర్పాటు... సువర్ణ అధ్యాయంగా చెప్పొచ్చు. పరిపాలన వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు దగ్గర చేసే ప్రయత్నం జరిగింది. 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణ.. 33 జిల్లాకు చేరింది. మండలాల సంఖ్యతో పాటు రెవెన్యూ డివిజన్ల సంఖ్య పెరిగింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసిన భూములకు భారీ ధర పలికే పరిస్థితులు వచ్చాయి.మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలతో సాగు, తాగు నీరు అందిస్తున్నారు. రైతు బీమా పథకంతో రైతు చినిపోయిన పదిరోజుల్లోనే బాధితుడి కుటుంబానికి రూ.5లక్షలు అందిస్తున్నారు. కేసీఆర్ కిట్ పేరుతో గర్భవతులు, బాలింతలకు ఆర్థిక సాయంగా రూ.12వేలు అందిస్తుంది. కెసిఆర్ కిట్ కూడా అందిస్తున్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాలతో పారిశుద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రతి గ్రామంలోనూ పల్లె ప్రకతి వనాలతో పాటు వైకుంఠదామాలు, మిషన్ భగీరథ నీళ్లు, మిషన్ కాకతీయ వంటి పథకాల ఫలితాలు అందుతున్నాయి. య్రాదాద్రి నిర్మాణం తెలంగాణకు తలమానికంగా మారింది. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో సమగ్ర అభివద్ధి, పురోగతి సాధించే దిశగా అడుగులు వేస్తోంది తెలంగాణ.

జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు
రోజు వారి కార్యక్రమాల వివరాలు ..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు 21 రోజులపాటు- ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలో ఉత్సవాల రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్‌ను సీఎం కేసీఆర్ ఖరారు చేశారు.

జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తారు. అనంతరం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రాంగణంలో సీఎం కేసీఆర్ జాతీయ పతాకావిష్కరణ జరుపుతారు. అనంతరం దశాబ్ది ఉత్సవ సందేశాన్నిస్తారు.

జూన్ 3 : తెలంగాణ రైతు దినోత్సవంగా జరుపుతారు. అన్ని రైతు వేదికలు కేంద్రంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందులో వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలను, ఉచిత కరెంటు-, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాల విశిష్టతను తెలియజేసే కార్యక్రమాలుంటాయి.



కేసీఆర్ దీక్ష.. మలిదశ పోరాటం
నేటి నుండి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

జూన్ 4: పోలీసుశాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం నిర్వహిస్తారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని, పోలీసు సేవలు వివరించే విధంగా కార్యక్రమాలుంటాయి.

జూన్ 5: తెలంగాణ విద్యుత్తు విజయోత్సవం జరుపుతారు. రైతులు, వినియోగ దారులు, విద్యుత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఉంటు-ంది. విద్యుత్ రంగంలో రాష్ట్రం సాధించిన గుణాత్మక మార్పును సభల్లో వివరిస్తారు.

జూన్ 6: "తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం" జరుగుతుంది. పారిశ్రామిక వాడలు, ఐటీ- కారిడార్లలో సభలు నిర్వహిస్తారు. ఆయా రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తారు.

జూన్ 7: సాగునీటి దినోత్సవం" నిర్వహిస్తారు. సాగునీటి రంగంలో సాధించిన రికార్డు స్థాయి ప్రగతిని వివరిస్తూ సభలు ఉంటాయి. రవీంద్ర భారతిలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో సాగునీటి రంగంలో సాధించిన విజయాలపై సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

జూన్ 8: ఊరూరా చెరువుల పండుగ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా డప్పులు, బోనాలు, బతుకమ్మలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి. గోరేటి వెంకన్న రాసిన చెరువు పాటలు సహా చెరువుమీద ఇతర కవులు రాసిన పాటలను వినిపిస్తారు. మత్స్య కారుల వలల ఊరేగింపులతో ఘనంగా నిర్వహిస్తారు. చెరువు కట్టలపై సభలు నిర్వహిస్తారు. సహపంక్తి భోజనాలు చేస్తారు.

జూన్ 9 : తెలంగాణ సంక్షేమ సంబురాలు జరుపుతారు. నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం అందించిన ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సభలు జరుపుతారు. తెలంగాణ సంక్షేమంలో స్వర్ణయుగం సాధించిన తీరును, దేశానికి దిక్సూచిగా మారిన తీరును వివరిస్తారు.

జూన్ 10 : తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జరుపుతారు. అన్ని జిల్లా కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలో పరిపాలన సంస్కరణల ద్వారా ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా కలిగిన మేలును తెలియజేసే కార్యక్రమాలను నిర్వహిస్తారు.

జూన్ 11: తెలంగాణ సాహిత్య దినోత్సవం నిర్వహిస్తారు. జిల్లాస్థాయిలో కవి సమ్మేళనాలు, రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం ఉంటు-ంది. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా జిల్లా, రాష్ట్రస్థాయిలో కవితల పోటీ-లు నిర్వహించి, బహుమతులందజేస్తారు.

జూన్ 12 : తెలంగాణ రన్ నిర్వహిస్తారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులతో ఉదయం 6 గంటలకు తెలంగాణ రన్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

జూన్ 13 : తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తారు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటు-న్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సమావేశంలో వివరిస్తారు.

జూన్ 14 : తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యరంగంలో జరిగిన విప్లవాత్మక అభివృద్ధి గురించిన సమాచారాన్ని, సందేశాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అందజేస్తారు.

జూన్ 15 : తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం జరుపుతారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పల్లెలు సాధించిన ప్రగతిని తెలిపే కార్యక్రమాలుంటాయి.

జూన్ 16: తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం నిర్వహిస్తారు. పట్టణ ప్రగతి ద్వారా ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీ-లు, పట్టణాలు సాధించిన ప్రగతిని, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే కార్యక్రమాలుంటాయి.

జూన్ 17 : తెలంగాణ గిరిజనోత్సవం జరుపుతారు. నూతనంగా ఏర్పడిన గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహిస్తారు. గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరిస్తారు.

జూన్ 18: తెలంగాణ మంచి నీళ్ల పండుగ నిర్వహిస్తారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఎదుర్కొన్న తాగునీటి ఎద్దడి నుంచి నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలు బిగించి ఉచితంగా స్వచ్ఛమైన సురక్షితమైన నీటిని సరఫరా చేస్తున్న తీరును వివరించే కార్యక్రమాలు ఉంటాయి.

జూన్ 19 : సోమవారం తెలంగాణ హరితోత్సవం ఉంటు-ంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున జరిగిన కృషిని, తద్వారా అడవులు పెరిగిన తీరును వివరిస్తారు.

జూన్ 20 : తెలంగాణ విద్యాదినోత్సవం నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నిరకాల విద్యా సంస్థల్లో సభలు నిర్వహిస్తారు. విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలను వివరిస్తారు. అదేరోజున ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మన ఊరు మన బడి పాఠశాలల ప్రారంభిస్తారు. అదే సందర్భంలో సిద్ధమైన 10 వేల గ్రంథాలయాలను, 1,600 డిజిటల్ క్లాస్ రూమ్స్ లను ప్రారంభిస్తారు.

జూన్ 21 : తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహిస్తారు. దేవాలయాలు, మసీదులు, చర్చీలు, మత ప్రార్థనా మందిరాల్లో వివిధ కార్యక్రమాలుంటాయి.

జూన్ 22 : అమరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెపల్లెనా, పట్టణాలు, నగరాల్లో, విద్యాలయాల్లో అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటిస్తారు. అమరుల సంస్మరణ తీర్మానాలు చేస్తారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరిస్తారు.

అట్టహాసంగా వీరేశం జన్మదిన వేడుకలు

- పోటీ మనదే.. గెలుపూ మనదే : వేముల వీరేశం
- ఇండిపెండెంట్‌గా పోటీ చేద్దామా...
- చిరుమర్తికి వీరేశం సవాల్



నవతెలంగాణ-నకిరేకల్

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ మనదే గెలుపు మనదే అంటూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం ధీమా వ్యక్తం చేశారు. గురువారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో వీరేశం జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పోటీ చేసేది మీరు.. నేను కాదు అని, కార్యకర్తలకు అండగా ఉంటానని, గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమ ద్రోహులను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జెండా మనది.. పార్టీ మనది.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మన నాయకులు, మధ్యలో వచ్చిన వాళ్లు మధ్యలో పోతారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించింది మనం, కార్యకర్తలు బలంగా ఉండాలని, ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు జరగాలంటే మనం రావాలని, నియోజకవర్గంలో మన గెలుపు తథ్యమని, నకిరేకల్లో మన గెలుపును ఎవరూ ఆపలేరని చెప్పారు. అభిమానం అనేది అణిచివేస్తే రాదని, సేవ చేస్తే వస్తదని చెప్పారు. టిక్కెట్ తీసుకోకుండా ఇంటి పెండెంట్‌గా పోటీ చేద్దామా అంటూ ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వేముల వీరేశం సవాల్ విసిరారు. నాలుగున్నర సంవత్సరాలుగా తన వెనకాల నిలబడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని, కేసీఆర్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో పని చేయబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. తొలుత హైద్రాబాద్ నుండి భారీ కాన్వాయ్‌లో నకిరేకల్ బయల్దేరిన వీరేశం బషీర్ బాగ్‌లో శ్రీ కనకదుర్గ, శ్రీ నాగలక్ష్మీ మాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరైన ఆయన సుమారు 10 వేల బైక్‌లతో ర్యాలీగా నకిరేకల్‌కు చేరుకున్నారు. ఆ తరువాత స్థానిక కనకదుర్గ, సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పుళ్ళు, కోలాట ప్రదర్శనలు, ఆటపాటలు, అభిమానుల కేరింతల నడుమ భారీ ర్యాలీగా జన్మదిన వేడుకలు జరిగే సభా వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ వేడుకలకు శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ హాజరై వీరేశంతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వీరేశంకు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌తో మాట్లాడి వీరేశానికి టిక్కెట్ ఇప్పించి గెలిపించే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఉద్యమ నాయకుడికి పట్టం కట్టాలని, వీరేశానికి అండగా ఉంటామని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ వీరేశం తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని, సీఎం కేసీఆర్ వీరేశానికే టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నామని, భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, హైకోర్టు అడ్వకేట్ చలకాని వెంకన్న, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..











కాంగ్రెస్‌ది కొంగజపం... బీజేపీది దొంగజపం

- ఓట్ల అధికారమే ఆ రెండు పార్టీలకు పరమావధి
- అధికారంలోకి రాగానే ఏడూ మండలాలతో సహా 500 వాట్ల విద్యుత్‌కేంద్రాన్ని ఆంధ్రకు అప్ప గించిన మోడీ
- సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో వెలుగు జిలుగులు
- మంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కొంగ జపం చేస్తుండగా, బీజేపీ దొంగ జపం చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ఆ రెండు పార్టీల ధోరణి పై మండిపడ్డారు.అటు కాంగ్రెస్,ఇటు బిజెపి లు చేసే రెండు జపాలు కుడా ప్రజల కోసం కాదని అధికారమే పరమావధిగా పెట్టుకుని జపాలకు పూను కున్నాయని ఆయన విమర్శించారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాల పై బిజెపి, కాంగ్రెస్ ల ధోరణిని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.అధికారం కోసం జరుగుతున్న పరుగు పందెంలో బి ఆర్ ఎస్ పార్టీ తో పోటీ పడేందుకే దశాబ్ది ఉత్సావాలను రాజకీయం చేయ జూస్తున్నాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో రాజీనామాలు అంటేనే తోక ముడిచిన ఆ రెండు పార్టీలకు దశాబ్ది ఉత్సవాల గురించి మాట్లాడే నైతికత ఎక్కడిదని మంత్రి జగదీష్ రెడ్డి ఘటుగా ప్రశ్నించారు.అధికారం లోకి వచ్చిందే తడవుగా 500 మేఘావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంతో సహా ఏడూ మండలలాలను ఆంధ్రలో కలిపిన బిజెపి పార్టీకీ తెలంగాణా గురుంచి మాట్లాడే హక్కు ఏక్కడదంటూ ఆయన నిలదీశారు. ఏడూ దశాబ్దాలుగా తెలంగాణను ఘూదందకారంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దిఉత్సావాల గురుంచి మాట్లాడడం విడ్డురంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ గురించి రాజీనామా అంటేనే తోక ముడిచిన కిషన్ రెడ్డి ఇప్పుడు తెలంగాణ ఉత్సావాల గురించి మాట్లాడపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తొమ్మిదేండ్లలో ఊహకు మించిన అభివృద్ధిని సాధించుకున్నందునే దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అంతటి అభివృద్ధిలో భాగస్వామ్యమై బీఆర్ ఎస్ శ్రేణులు దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో వెలుగు జిలుగులు విరజిమ్ముతున్నాయన్నారు. వరిదిగుబడిలో సాధించిన విజయాలు రాష్ట్ర సీఎం కేసీఆర్ సాధించిన విజయాలను తార్కాణమని స్పష్టం చేశారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శుక్రవారం 02 జూన్ 2023



సత్తయ్యకు నివాళ్లు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణం పాత బజారుకి చెందిన మూసిని సత్తయ్య అనారోగ్యంతో మరణించారు. గురువారం ఆయన మృతదేహానికి శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసన సభ్యులు రవీంద్ర కుమార్ నాయక్ పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జానుయాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ వడ్త్య దేవేందర్ నాయక్, కుంభం మధుగౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తయ్య పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్స్ సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దేవరకొండ

ఓపెన్ జిమ్స్ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 15వార్డులో రూ.12.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. జిమ్‌లు దేహదారుఢ్యాని పెంపొందిసాయన్నారు. వ్యాయామం ద్వార ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఖిలాలో రూ.5కోట్లతో పార్కు త్వరలో పూర్తి కానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, కౌన్సిలర్లు రైస్, మూడవత్ జయప్రకాష్ పొన్నబోయిన సైదులు, ఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఏఈ రాజు, తౌఫిక్ ఖాద్రీ, చిత్రం ప్రదీప్, పల్లెపు అశోక్, ఇలియస్, ఇలియస్ పటేల్, జనీబాబా, బురన్, మౌలానా, ఎస్ఎస్ చారి, అజూమ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మైనారిటీ గురుకులాల్లో బోధించుటకు ఔట్ సోర్సింగ్ పద్ధతిన జూనియర్ అర్హులైన అధ్యాపకులు, ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి గోశిక బాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో పని చేయుటకు అన్ని సబ్జెక్టుల టీజీటీ, పీజీటీ, జేఎల్ అదేవిధంగా స్టాఫ్ నర్సుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల విషయ పరిజ్ఞానం, బోధనా నైపుణ్యం, అనుభవం, ఆంగ్ల భాషా పరిజ్ఞానం, డెమో ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి అవుట్ సోర్సిగ్ విధానంలో అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఎదైన మైనారిటీ కళాశాలలోగాని రీజనల్ లెవల్ కోఆర్డినేట్, జిల్లా సంక్షేమ కార్యాలయంలో లేదా సంభదిత ఏజెన్సీలో ఈ నెల 5 లోగా అందజేయాలని తెలిపారు.

నేడు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.10 గంటలకు ప్రసంగిస్తారని, 9:25 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 10 గంటలకు తేనేటి విందు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి అధికారులతో పాటు ప్రతి ఒక్కరు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వేముల వీరేశం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నకిరేకల్ మాజీ శాసనసభ్యులు, ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం జన్మదినోత్సవం సందర్భంగా గురువారం బీఆర్ఎస్ నాయకులు చిట్యాల కనకదుర్గ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు వీరేశం మళ్లీ ప్రజల మనిషిగా ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షిస్తూ పూజలు చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాటం వెంకన్న, సర్పంచ్ జనగాం రవీందర్, అద్దెల నర్సిరెడ్డి, అంతటి వెంకటేశం , లక్ష్మయ్య రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ లింగారెడ్డి, పాటి నర్సిరెడ్డి, ఈదులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మంచి కంటి యాదగిరి కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి

నవతెలంగాణ-చండూర్



మంచి కంటి యాదగిరి జూనియర్ కళాశాల ట్రస్ట్ ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోవడంతో ఉచిత విద్యను కొనసాగించే మేనేజ్మెంట్ ఇబ్బంది పడి కళాశాలను తీసివేయడం జరగడంతో ఈ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ కళాశాలగా చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో మంచి కంటి యాదగిరి జూనియర్ కళాశాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. ఈనెల 1 నుండి కళాశాలలో ఓపెన్ అయినందున ఇంతవరకు స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి స్పందించి, పేద విద్యార్థులు భవిష్యత్తు ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. సుదూర ప్రాంతాలకు వెళ్లలేని స్థితిలో ఉన్న చండూరు, మునుగోడు మండలాల వందలాది మంది విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఉందని, చండూరు, మునుగోడు మండలాల ప్రయివేట్ కళాశాలల కంటే ఎక్కువ ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన ఈ కళాశాలలో తీసివేయకుండా చూడాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి జడిగల కలమ్మ, బీ.యాదగిరి, కట్ట వెంకన్న, గోవర్ధన్ పాల్గొన్నారు.

వేముల వీరేశంకు అభినందనలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం నవతెలంగాణ డివిజన్ ఇన్‌చార్జి వీరబోయిన పంచలింగం, జర్నలిస్ట్ ఎండి. సాదత్ అలి జ్ఞాపికను బహుకరించి అభినందనలు తెలిపారు.

విద్యుద్ఘాతంతో గేదెలు మృతి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం బట్టుగూడెం గ్రామంలో విద్యుద్ఘాతంతో రెండు పాడి గేదెలు మృతిచెందిన సంఘటన గురువారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...బట్టుగూడెం గ్రామానికి చెందిన దండెం ముత్తయ్య తన పాడి గేదెలను మేత కోసం వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లాడు. గత రెండు రోజుల క్రితం వచ్చిన గాలివానకు కరెంటు వైర్లు కిందికి వ్రేలాడబడ్డాయి. గేదెలు కిందికి పక్కనే ఉన్న ట్రాన్సఫార్మర్ నుంచి బోరు మోటార్‌కు వెళ్లి విద్యుత వైరు వీచిన ఈదురు గాలులకు తెగి పడింది. అటునుంచి వెళ్తున్న పాడి గేదెలకు తగలడంతో విద్యుద్ఘాతంతో మృతిచెందాయని, వాటి విలువ రూ.80 వేలు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధింత అధికారులు పరిశీలించి తమను ఆదుకోవాలని కోరారు.

కంటి వెలుగు విజయవంతం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ డివిజన్‌లో కంటి వెలుగు శిబిరాలను గురువారం జిల్లా కంటి వెలుగు క్వాలిటీ కంట్రోల్ అధికారి డాక్టర్ జీ.సుధీర్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 18న ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో నేటితో ముగుస్తుందన్నారు. అనుకున్న తేదీ కంటే ముందుగానే లక్ష్యానికి చేరుకున్నామని తెలిపారు. 84 గ్రామపంచాయతీలు, 182 వార్డుల్లో 75 టీములతో కార్యక్రమాన్ని కొనసాగించి దాదాపు 8,10,000 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1,10,000 మందికి అక్కడికక్కడే దగ్గర చూపు అద్దాలు అందించి మరో 67,000 మందికి గాను కంటి అద్దాలను ఆర్డర్ ఇచ్చినట్టు తెలిపారు. వేసవికాలంలోనూ ప్రజలు వైద్య శిబిరాలకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకొని విజయవంతం చేశారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో నిరంతరాయంగా తమ సేవలు అందించిన 75 టీం వైద్యులను ఆప్టోమెట్రిస్టులను, ఏఏఎంలను, ఆశా కార్యకర్తలను ఆయన అభినందించారు. ఆయన వెంట ఆప్తాల్మిక్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, మాతంగి వెంకన్న ఉన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో భువనగిరి రోడ్డులో గురువారం గుర్తుతెలియని మహిళ వడదెబ్బకు గురై మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

పదేండ్ల పండుగ... ముస్తాబైన నల్లగొండ

- నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవం
- వెలుగులినుతున్న కార్యాలయాలు
- స్వాగతం పలుకుతున్న మామిడి తోరణాలు, ఫ్లెక్సీలు
- జాతీయ జెండాను ఆవిష్కరించనున్న గుత్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పదేండ్ల పండుగకు నల్లగొండ ముస్తాబయింది. ఆవిర్భావ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాలను చేసింది. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ప్రత్యేక రంగు రంగుల విద్యుత్ వెలుగులతో వెలుగులినుతున్నాయి. కార్యాలయాల ప్రధాన ద్వారాలు మామిడి, కొబ్బరి, తోరణాలు ఫ్లెక్సీలతో అతిథులను ఆహ్వానిస్తున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ దశాబ్ది ఉత్సవాల సంబరాలను జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా జిల్లా యంత్రాంగం అమరుల త్యాగాలను స్మరిస్తూ 9 ఏండ్ల తెలంగాణ ప్రస్థానాన్ని కళ్లకు కట్టేలా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులు ఇన్ని రోజులుగా చేస్తున్న కసరత్తు పూర్తయింది. 10 ఏండ్ల ప్రత్యేక తెలంగాణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా ఆవిర్భావ దినోత్సవాలను నిరంతరాయంగా 21 రోజులపాటు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. అసువులు బాసిన అమరుల త్యాగాలు..దశాబ్దాల పోరాటాల చరిత్రను స్మరించుకుంటూ ఉండే కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 9 ఏండ్ల ప్రస్థానాన్ని పదేళ్ల పండుగ సందర్భంగా ఘనంగా చాటేరా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. రాష్ట్ర ఏర్పాటు జరిగిన నాటి నుండి సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, వినూత్న విధానాలు ఇతర రాష్ట్రాలు, దేశానికి ఆదర్శంగా నిలిచిన అంశాలను ఉత్సవాలలో భాగంగా అందరికీ వివరించేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్ పథకాలు వాటి విజయాలను ఘనంగా నిర్వహించేలా కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేశారు. ఇప్పటికే కార్యక్రమాల ఏర్పాటుపై ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అందుకు అనుగుణంగానే ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ప్రగతిని చాటేలా కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. సంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాటు చేశారు. నేటి నుండి 21 రోజులపాటు నల్లగొండ జిల్లాలో దశాబ్ది ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి. నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులతో కలిసి ఉదయం 8.40 గంటలకు జిల్లా కేంద్రంలోని గడియారం చేరస్తా వద్ద ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి స్తూపం వద్ద నివాళు లర్పిస్తారు. అనంతరం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. 9. 10 గంటలకు ప్రసంగం, 9.25 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 10 గంటలకు తేనేటి విందును ఇవ్వనున్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రేపు జిల్లాలో కర్షకులతో సహ భక్తి భోజనాలు.. రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తమిళనాడు కాంచీపురంలో నిర్వహించిన ఈనెల 1, 2 తేదీల్లో అఖిలభారత కిసాన్ సభ కేంద్ర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్న అనంతరం మాట్లాడారు. ఈనెల 1, 2 తేదీల్లో అఖిలభారత కిసాన్ సభ కేంద్ర కమిటీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ఐక్యంగా పోరాడుదాం తీర్మానించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాత పూర్వకంగా హామీలను ఇచ్చిందని, కనీస మద్దతు ధరల చట్టం చేస్తానని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరిస్తామని, రైతుల పై అక్రమంగా మోపిన కేసులను ఎత్తివేస్తామని తెలిపినట్టు తెలిపారు. పంటల బీమా పథకాన్ని సవరిస్తామని హామీ ఇచ్చింది కానీ హామీలను పక్కన పెట్టి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకుంటున్నదన్నారు. పంటల కొనుగోలు బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తప్పుకుంటున్నదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేయడానికి సిద్ధంగా లేదని మండిపడ్డారు. ప్రజా పోరాటాల పై తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నదని,.రెజ్లర్ల డిమాండ్ పరిష్కరించకపోగా ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లపై దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో అఖిల భారత కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మె తాత్కాలిక వాయిదా

- హామీలు అమలు చేయకపోతే
మరో పోరాటం తప్పదు : సీఐటీయూ

నవతెలంగాణ-నల్లగొండ



ఐకేపీ వీఓఏ ఉద్యోగులు గత 44 రోజులు చేసిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె మంత్రి హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే మరో పోరాటం తప్పదని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చినపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వీఓఏల నల్లగొండ జిల్లా విస్తృత సమావేశం దొడ్డి కొమరయ్య భవన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వీవోఏల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి కృషి చేస్తానని, వేతనాలు పెంచుతామని, ఐడి కార్డులు, 10 లక్షల ప్రమాద బీమా, 58 జీవో సవరణ ఇతర సమస్యలు యూనియన్‌తో చర్చలు జరిపి నెల రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామని, మాట తప్పితే మరో పోరాటం ఇంతకుమించి చేస్తామని హెచ్చరించారు. సమ్మె చేసిన వీఓఏలపై సీసీలు, ఏపీఎంలు, డీపీఎంలు వివిధ పనుల పేరుతో కక్ష సాధింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమన్నారు. నల్లగొండ జిల్లాలో 44 రోజులపాటు మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా వీరోచితమైన పోరాటం చేసిన వీవోఏలందరికీ సీఐటీయూ జిల్లా కమిటీ పోరాట అభినందనలు తెలియజేస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో వీవోఏలంతా తమ హక్కుల కోసం ఐక్యమత్యంతో ఉద్యమించాలని చెప్పారు. చిలుముల దుర్గయ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా నాయకులు భీమగాని గణేష్, వివిధ మండలాల యూనియన్ నాయకులు వై .కోటిరెడ్డి, పీ.సులోచన, కే.రేణుకా దేవి, జె. లలిత, టీ.సుమీల, తండు సైదమ్మ, ఎన్.సిరియాల, సిహెచ్.పుష్పలత, ఎం.వనిజ, వై.పద్మావతి, సిహెచ్.సైదులు, మమత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ద్వారా ఉచిత ఆరోగ్య పరీక్షలు

- నిర్మాణ కార్మికులు సద్వినియోగించుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ-నల్లగొండ



భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా వెల్నెస్ సర్వీస్ లిమిటెడ్ సీఎస్సీ హెల్త్ కేర్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, సీఎస్సీ హెల్త్ కేర్ డాక్టర్ తుల మోహన్ అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్‌లో భవన నిర్మాణ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ అదేశాలను అనుసరించి గౌరవ జిల్లా కలెక్టర్ నల్లగొండ ఆదేశాలమేరకు తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికులకు కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో 1320 పారమిటర్స్ పైగా,15 వేల రూపాయలు విలువ గల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని, అన్నార్ట్ ,డాక్టర్ కన్సల్టెషన్ ఉన్నదని తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్నవారు నేటి వరకు పునరుద్ధరణలో ఉండవలెనని తెలిపారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ సంక్షేమ బోర్డు లేబర్ కార్డులు తీసుకోవాలని, కార్డులు ఉన్నవారు రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ కేర్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు చిరుమర్తి శ్రీనివాస్, మక్కాపల్లి మధు, బండారు శంకరయ్య, భవన నిర్మాణ నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సలివోజు సైదాచారి, అద్దంకి నరసింహ, మండల కన్వీనర్ పోలీస్ సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి భీమనపల్లి శంకర్, దాసరి నవీన్, నోముల యాదయ్య, మన్య శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- విచారణ వేగవంతం చేయాలి
- కోదాడ-జడ్చర్ల రహదారిపై రాస్తారోకో
- పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం
- ఉద్రిక్తకంగా మారిన ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ



గత నెల 27న వైష్ణవి అపార్ట్ మెంట్ భవనంపై నుంచి పడి శోభారాణి అనే యువతి మృతి కేసులో విచారణ వేగవంతం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం బాధిత కుటుంబ సభ్యులు, కాలనీ ప్రజలు ఆందోళన చేశారు. కోదాడ- జడ్చర్ల రహదారిపై సుమారు గంట పాటు బైఠాయించి రాస్తారోకో చేశారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. మృతురాలి తల్లి దండగల అలివేలు సోదరుడు కార్తీక్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యానికి పాల్పడ్డారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని నివారించారు. ఆందోళన విరమించేందుకు వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీసులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకొని నచ్చజెప్పిన ఫలితం లేకుండా పోయింది. కుటుంబ సభ్యులను నచ్చజెప్పేందుకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వైష్ణవి అపార్ట్‌మెంట్లో 16 సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ వాటి సీసీ ఫుటేజీలు ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. తమ కూతురు మృతి పై అనుమానాలు ఉన్నాయని కొందరి పేర్లు ఫిర్యాదులో పేర్కొన్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సంఘటన జరిగి ఆరు రోజులు అవుతున్న నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమానితులు బయట స్వేచ్ఛగా తిరుగుతున్నారని చెప్పారు. నిందితులను గుర్తించడంలో పోలీసుల జాప్యం చేస్తున్నారని, కేసు నుండి కొందరిని తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఫోన్ కాల్స్, సిసి ఫుటేజిలను సమగ్రంగా పరిశీలించి మృతికి కార్మికులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలిసిన డీఎస్పీ వెంకటగిరి అక్కడకి చేరుకొని శోభరాణి మృతిపై ముమ్మర విచారణ సాగుతుందని త్వరలోనే నిందితులని గుర్తిస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. ధర్నాతో ట్రాఫిక్ జాం ఏర్పడగా పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాఘవేందర్, నరసింహారావు సత్యనారాయణ ఎస్సైలు సుధీర్‌కుమార్, కృష్ణయ్య నరసింహులు తదితరులు ఉన్నారు.



రైతుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

రైతుల సంక్షేమానికి అభివృద్ధికి సీఎం కేసీఆర్ అహర్నిశలు పాటు పడుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని ఆలగడప గ్రామంలో 22 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వండి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. రైతులందరూ సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ వెలిశెట్టి రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, ఏవోలు పోరెడ్డి నాగమణి, స్టెఫీగ్రాఫ్, స్వప్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాన్ని పండుగల మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- పదివేల రెవెన్యూ గ్రామాలకు 7వేల కొనుగోలు కేంద్రాలు
- రైతు బంధు ఉత్సవాన్ని విజయవంతం చేయాలి
- రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో వ్యవసాయరంగం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లిందని, కొంతమంది ముఖ్యమంత్రులు నాడు వ్యవసాయ రంగాన్ని దండగ అంటే నేడు పండుగల మార్చి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వరి పంట ముందుకు రైతులకు మేలు అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి కింద రైతుబంధు ఇస్తున్నారని పేర్కొన్నారు. అనేక రకాలుగా వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న తరుణంలో రాష్ట్రంలో కోటి ఎకరాల సాగు పెరిగిందని తెలిపారు. ఒక నెల వరి పంటను ముందుకు తీసుకు వెళితే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. వానకాలం పంటకు ఇప్పటికే నారు పోసినట్లయితే నవంబర్ చివరి నాటికి పంట చేతికి వస్తుందని అదేవిధంగా యాసంగి పంట కూడా మార్చి ఆఖరి నాటికి పూర్తవుతుందని తెలిపారు.జిల్లాలో 10 వేల రెవెన్యూ గ్రామాలు ఉంటే 7 వేల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. ఓ పక్క ధాన్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తూ ఉంటే ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. జిల్లా నుండి మొదలుకొని గ్రామస్థాయి వరకు రైతుబంధు సమితి కార్యవర్గం, కోఆర్డినేటర్లు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార బ్యాంక్ సింగిల్ విండో చైర్మన్లు, ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు, వివిధ స్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధులతో నియోజకవర్గ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని, రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ శాఖ జేడీ సులోచన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక స్పెషల్ అధికారిని నియమించామని, వారంతా సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


రేపు సదరం షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సదరం సర్టిఫికెట్ పొందాలనుకునే దివ్యాంగుల కోసం ఈనెల 3 వ తేదీ ఉదయం 11 గంటల నుండి క్యాంప్ షెడ్యూల్ విడుదల చేయబడుతుందని డీఆర్డీఓ పీడీ కాళిందిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమీప మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకొని స్లాట్ పొందాలని, అందులో సూచించిన తేదీన జిల్లా ప్రభుత్వాసుత్రిలో సదరం కార్యాలయంలో హాజరు కావాలని పేర్కొన్నారు. శారీరక అంగవైకల్యం కలవారు ఈనెల 6, 8, 13, 15, 20, 22, 27 తేదీలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్న ఒంటిగంట వరకు జిల్లా కేంద్రంలోని సదరం కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. కంటి సమస్యలు కలవారు ఈ నెల 14వ తేదీన, వినికిడి సమస్య కలవారు 21వ తేదీన, బుద్ధి మాంద్యం, మానసిక రుగ్మత గలవారు ఈనెల 7న సదరం కార్యాలయంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల వేడుకలు

నవతెలంగాణ-నాగారం
బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల వేడుకలను మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ దశాబ్ది ఉత్సవాల వేడుకలకు పార్టీకి సంబంధించిన కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

శుక్రవారం 02 జూన్ 2023

ఇండ్ల స్థలాలకు ధరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్
మండల పరిధిలోని బూరుగడ్డ, సీతారామాపురం గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు మంజూరు చేసేందుకుగాను రేపటిలోగా ఆయా గ్రామపంచాయతీలో ధరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ జయశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న వారు స్థానికంగా ఉంటూ ఆయా గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ కార్డు కలిగియుండి, సొంత జాగా కాని, ఇల్లుకార్డు లేని వారు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలి

- ప్రయివేట్ బడిలో ఉన్నదేంది - సర్కారు బడిలో లేనిదేంది
- రచ్చబండ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-పాలకీడు



ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలని, విద్యార్థుల శాతం పెరగకుంటే సర్కారీ బడులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో గురువారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆ వేదిక రాష్ట్ర అధ్యక్షుని హోదాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సర్కారీ బడుల్లో విద్యార్థులు తగ్గిపోవడానికి, ప్రయివేట్ పాఠశాలల్లో పెరగడానికి గల కారణాలను, క్షేత్రస్థాయిలో వారి నుండి తెలుసుకోవడానికి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యాధికారులు, ప్రధాన ఉపాధ్యాయుల నుండి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో 120 కి తగ్గకుండా విద్యార్థులు ఉంటే, ఐదుగురు టీచర్లను నియమించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఒప్పిస్తామని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థుల శాతం తక్కువగా ఉంటే జరిగే నష్టాన్ని వివరించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే సమాజంలోని ప్రజలందరికీ నాణ్యమైన విద్య అందాలన్నది తమ వేదిక లక్ష్యమని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయం చేసుకొని, ఆర్థికంగా చితికి పోతూ ప్రయివేటు బడులకు పంపిస్తున్న కుటుంబాలను కలిసి సర్కారీ బడులకు విద్యార్థులు వచ్చేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని సూచించారు. 22 లక్షల రూపాయలతో మన ఊరు మనబడి కార్యక్రమం కింద గ్రామంలో ప్రాథమిక పాఠశాల్లో అన్ని సౌకర్యాలను కలిగి ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేసి తల్లిదండ్రులకు తరగతి గదులు తదితర వసతులను చూయించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న సర్కారీ బడుల్లో మౌలిక వసతుల లేమి, ఉపాధ్యాయుల కొరత, ప్రభుత్వ ఆజమాయిషి లోపించడం తదితర కారణాలతో, ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం సన్నగిల్లుతుందని, 23 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అటెండర్ వ్యవస్థను పునరుద్ధరించాలని మండల ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సర్పంచ్ భోగాల వీరారెడ్డి, ఎంపీటీసీలు పిన్నెల్లి ఉపేందర్, దొంగల వెంకటయ్య, మీసాల ఉపేందర్, ఉప సర్పంచ్ అందె వెంకటయ్య, గ్రామ పాలకవర్గం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంత ప్రకాష్ ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి, కొంతవరకైనా ఒప్పించి విద్యార్థుల శాతాన్ని పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగ, జిల్లా అధ్యక్షులు ధనమూర్తి, కార్యదర్శి గుండా బిక్షపతి, ఎంఈఓ శ్రీను నాయక్, హుజూర్‌నగర్ డివిజన్ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, సుంకరి క్రాంతి, ప్రధానోపాధ్యాయులు భరణి కుమార్, రెడ్డిపల్లి శ్రీనివాస్, వడ్డే సైదయ్య, అందే రాజు, వెంకటేశ్వర్లు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు లక్ష్మణ్ మృతి తీరని లోటు

- జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ- అర్వపల్లి



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆంగోతు లక్ష్మణ్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం ఆంగోతు లక్ష్మణ్ భౌతికకాయాన్ని సందర్శించి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత భూమి భుక్తి వెట్టిచాకురు విముక్తి కోసం మలు స్వరాజ్యం భీమిరెడ్డి నరసింహారెడ్డి తో కలిసి ప్రజలను చైతన్యపరిచి ఎర్రజెండా చేతపట్టి ముందుకు నడిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతాల మీద నిలబడి మొదటి నుండి చివరి వరకు ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా పార్టీని వీడలేదనిన్నారు. సిపిఎం ముద్దుబిడ్డగా ఈ ప్రాంత ప్రజల కోసం కృషి చేసిన వ్యక్తిగా లక్ష్మణ్ స్థిరకాలం పేద ప్రజల గుండెల్లో ఉంటాడని ఆయన ఆశయ సాధన కోసంపార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాసు మండల కార్యదర్శిలు వజ్జే శ్రీను కడియం కుమార్ కొత్తగట్టు మల్లయ్య నాయకులు ఐలయ్య సిగ వెంకన్న అబ్బులు సైదులు వజ్జే వినయ్ రాజ్ కుమార్ వెంకన్న ఆదమ్మ పాల్గొన్నారు.

యూరాలజిస్ట్ వైద్య సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కోదాడరూరల్
పట్టణంలోని తిరుమల హాస్పిటల్‌లో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన యూరాలజిస్ట్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా కిడ్నీ జబ్బులతో పాటు అనేక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఎలాంటి ఆపరేషన్ ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నందుకు డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆకస్మికంగా వచ్చే జబ్బులతో ఏ అర్ధరాత్రి గాని అపరాత్రి గాని హాస్పిటల్‌కి వస్తే వారిని కాదనకుండా వైద్యం అందిస్తు వారి ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ ప్రమీల శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా తల సేమియా డయాలసిస్, అలాగే కిడ్నీ డయాలసిస్, ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నట్టు తెలిపారు. ఆపరేషన్ లేకుండా రాళ్లను హోల్ ద్వారా తీయవచ్చు అని, కిడ్నీలో రాళ్లకు లేజర్ చికిత్స ఆపరేషన్ చేయబడును అని, పోస్ట్రేట్ సమస్యలకు వైద్యం చేయబడును అని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 9603366200 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.కిషోర్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, డాక్టర్ కే.సందీప్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సావాలు శతాబ్దాలు నిలిచి పోవాలి

- తొమ్మిదేళ్ల ప్రగతి వర్తమానానికి చేరాలి
- సంబురాలలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి
- తలసరి ఆదాయంలో తెలంగాణా టాప్
- మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకలు శతబ్దా కాలంగా ప్రజల మదిలో నిలిచి పోయేలా జరుగుతాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి వెల్లడించారు.అందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన ప్రకటించారు.ఈ నెల 2 నుండి నిర్వహించ నున్న దశాబ్ది ఉత్సావాల ఏర్పాట్ల పై గురువారం స్థానిక సదాశివరెడ్డి పంక్షన్ హల్ లో నిర్వహించిన నియోజక వర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.తొమ్మిది ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జరిగిన పురోగతి వర్తమానానికి మార్గ దర్శనం అయ్యేలా ఉత్సవాలు ఉంటాయని పేర్కొన్నారు. సంబరాలలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకున్న లబ్దిదారులతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు ఇదొక ఉత్సవ శోభ ను కలిగిస్తుందన్నారు.సంక్రాంతి ని మరిపించేలా రైతులు ఈ సంబరాలలో పాల్గొనేలా చూడాలని ఆయన కోరారు. కాళేశ్వరం జలాల తొలి ఫలం అందుకున్నది సూర్యాపేట జిల్లా యే అని తద్వారా సూర్యాపేట నియోజక వర్గం లో ఇప్పుడు త్రివేణి సంగమం ఏర్పడిందని అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సాధించిన ఘనత ఇది అని కొనియాడారు. ఆధునిక దేవాలయలుగా రైతు వేదికలు వర్ధిల్లుతాయని చెప్పారు. తలసరి ఆదాయంలో తెలంగాణా టాప్ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ ,జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, సూర్యాపేట ఎంపిపి , జడ్పీటిసి లు రవీందర్ రెడ్డి, జీడి బిక్షం, పెన్ పహాడ్ ఎంపిపి, జడ్పీటిసి లు నెమ్మాది బిక్షం, మామిడి అనిత అంజయ్య,ఆత్మకూర్ ఎంపిపి మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, పట్టణ కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- సబ్బండ వర్ణాల పండుగ బొడ్రాయి
- గ్రామ దేవతలకు ప్రతినిధి బొడ్రాయి

నవతెలంగాణ- చివ్వేంల



ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే బొడ్రాయి పండుగ చేస్తారని .రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి. మండలంలోని చందుపట్ల, గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దేవతా మూర్తుల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు..ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలాంటిదరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని ప్రతీ ఒక్కరు తమ తమ మత ఆచారాల కు అనుగుణంగా దైవ చింతన ను కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు . భక్తులకు మంత్రి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సుధీర్ రావు ,మాజీ ఎంపీపీ రౌతు నర్సింహ రావు, సర్పంచ్ బోయిల కృష్ణ, ఉపసర్పంచ్ కృష్ణ, ముద్ద వెంకన్న, శిగ వీరస్వామి, కలగాని వెంకన్న, గుద్దేటి వెంకన్న, లచ్చిరాం నాయక్, హాముడా , సైదులు, సురేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-మునగాల



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 5వ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి వ్యవసాయ కార్మికులు వేలాదిగా తరలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. గురువారం నడిగూడెం మండలం బృందావనపురం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కేంద్రంలో అధికారం చేపట్టిన మోడీ సర్కార్ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌లో నిధులను కుదిస్తున్నారని విమర్శించారు. చట్ట రక్షణ కోసం జరిగే ఉద్యమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ క్షేత్రస్థాయిలో అనేక లోపాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సౌకర్యాలు అమలు చేయడంలో అధికారులు చిత్తశుద్ధిగా వ్యవహరించటం లేదని ఆరోపించారు. పని చేసి నెలలు గడుస్తున్న వేతనాలు అందకపోవటం, సౌకర్యాలు అమలు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యంమే కారణమన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు రూ.600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలో యాంత్రికరణ పెరగటంతో పనులు లేక వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, ఉపాధి హామీ కూలీలు అనంతుల మురళి, బెల్లంకొండ లింగ స్వామి, మాణిక్యమ్మ అంజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ- నేరేడుచర్ల
నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని కమలానగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు లీలామానుష రెడ్డి తండ్రి సంకలమద్ది వెంకట రెడ్డి ఇటీవల మరణించారు. గురువారం ఆయన పెద్ద ఖర్మ కార్యక్రమంలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన వెంకట్ రెడ్డి కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్, బైరెడ్డి.జితేందర్ రెడ్డి , రణపంగ. నాగయ్య కాంగ్రెస్ నాయకులు రంగనాథ్, రవీందర్ రెడ్డి, కృష్ణయ్య ,తోట శ్రీను, నూకల వెంకటరెడ్డి తాళ్ల సురేష్ రెడ్డి పాండు నాయక్ మచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలిసేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

- డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

నవతెలంగాణ -తుంగతుర్తి
తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలిసేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని, ఈ నెల 2 నుంచి 22 వరకు నిర్వహించే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గురుపాటి సైదులు కోరారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ సందర్భంగా గురువారంమండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలిసే విధంగా నిర్వహించాలన్నారు.అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఈ వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ ,తహసిల్దార్ రాంప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి స్రవంతి, సిడిపిఓ శ్రీజ, మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య ,మండల వైద్యాధికారి డాక్టర్ నాగు నాయక్ ,మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు ,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

సుందరీకరణ కాదు.. పేదల సంక్షేమం ముఖ్యం

- తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్

నవతెలంగాణ- సూర్యాపేటకలెక్టరేట్



సుందరీకరణకాదు పేదల సంక్షేమం ముఖ్యమని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. ఈ నెల4 నుండి సూర్యాపేట లో జరిగే త్ పార్టీ ప్లీనరీ సందర్భంగా గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్ణాల ప్రజలు ఉద్యమంలో పాల్గొనగా వచ్చిన తెలంగాణ ను కెసిఆర్ కు అప్పగిస్తే తొమ్మిదేండ్ల కాలంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు మంత్రులు ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రములోని సహజ వనరులను దోచుకున్నారని ఆరోపించారు. అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందని, అందులో భాగంగానే జిల్లాల ఏర్పాటు, మెడికల్ కాలేజ్ ల ఏర్పాటు జరిగిందన్నారు. సూర్యాపేట మెడికల్ కాలేజ్ వరదల ప్రభావం వున్న ప్రాంతంలో నిర్మించడం వలన చిన్నపాటి వర్షానికే మునుగుతుందన్నారు. సూర్యాపేట పట్టణంలో సుందరీకరణ పేరుతో కోట్లాది రూపాయలు వృథా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమశంకర్, జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్య యాదవ్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్, జనసమితిజిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లీ శ్రీను, ఆత్మకుర్ మండల అధ్యక్షుడు కొల్లు కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ జాటోత్ శ్రీను నాయక్, చివ్వెమ్ల మండల అధ్యక్షుడు సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు నిప్పు, పొగ, దుర్వాసన తట్టుకోలేక గ్రామస్తుల అవస్థలు

నవతెలంగాణ- నేరేడుచర్ల



నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డులో బట్టు వాని కుంట ఊరుకు అతి సమీపంలో ఉన్న బండమీద డంపింగ్ యార్డ్ లోచెత్త పోయడం ద్వారా డంపింగ్ యార్డ్ కు నిప్పంటుకొని ఊరు మొత్తం పొగ కమ్మి వేయటం గురువారం జరిగినది. దాని ద్వారా గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని 8 వవార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత అన్నారు. ఈరోజు డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ బండమీద డంపింగ్ చెత్త పోయొద్దని నియమ నిబంధనలు ఉన్న, అధికారులు దౌర్జన్యంగా చెత్త పోస్తున్నారని ఆమె అన్నారు. ఊరికి 50 మీటర్ల దూరంలో డంపింగ్ యార్డ్ ఉండటంవల్ల డంపింగ్ యార్డ్ కు నిప్పు అంటుకొని దానిలో నుంచి వచ్చే దుర్వాసన పొగ వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురై ఊరును వదిలిపెట్టి, పొగకు తట్టుకోలేక ఊరు బయటకు చిన్నలు పెద్దలు వెళ్లి ఉంటున్నారని వెంటనే అధికారులు పరిశీలించి డంపింగ్ యార్డ్ ని ఇక్కడి నుంచి తొలగించాలని ఆమె అధికారులను కోరారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన ఫలితాలు రాలేదు

- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ- భువనగిరి

ప్రజల పోరాట ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఆశించిన మేరకు ఫలితాలు రాలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు.గతంలో కంటే ప్రస్తుతము అభివృద్ధి ఫలితాలు సాధించిన ప్రజల ఆకాంక్ష మేరకు నెరవేరే లేదన్నారు.నీళ, నిధులు, నియామకాల కోసం కృషి చేయాలి. గ్రామీణ వ్యవసాయం ఇతర వృత్తి దారుల పరిస్థితి మార్పు లేదన్నారు. వృత్తుల పరిరక్షణ ప్రోత్సాహం పై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీకరించవలసి ఉందన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ నీటిపారుదల మెరుగుపరచాలని ప్రయత్నాలు సాగుతున్నాయి.అది మరింత వేగవంతం కావాల్సి ఉందన్నారు. మూసి కాలువల పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి జరగలేదదన్నారు.పట్టణ పల్లెల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో జరగలేదన్నారు.ఉపాధి ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగు పడవలసి ఉందని ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని కోరారు.

కార్మిక సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం ఏఆర్టీడబ్ల్యూఎఫ్



నవతెలంగాణ-చౌటుప్పల్

దేశ, రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం ఏఆర్టీడబ్ల్యూఎఫ్ అని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అన్నారు గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఆర్టీడబ్ల్యూ ఎఫ్ 50 ఏండ్ల సందర్భంగా ఎండి.పాషా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు ఆటో , ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలు అందించినట్టు తెలిపారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, కొంతం శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ నరసింహ ,చారి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ ,జగదీష్ పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 18 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి గురువారం ఆ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ కాటంరాజు, జయంత్, సత్యనారాయణ, నాగరాజు, మానస, పద్మ, స్వాతి, నాయకులు చింతల సాయిలు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసోజు గోవర్ధన చారి, లింగాచారి, మధు తదితరులు పాల్గొన్నారు.

వంతెనకు నిధులు మంజూరు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం నుండి సిద్దిపేటకు వెళ్లే మార్గమధ్యలో పెదవాగుపై హై లెవెల్ వంతెనను తీసేసి, నూతన బ్రిడ్జి పునర్నిర్మాణానం కోసం ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజల సౌకర్యార్థం చొరవ తీసుకొని 4,50,0000 లక్షలు రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు తో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సునీతకు పలు పార్టీలకు చెందిన నాయకులు ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు

నేడు తెలంగాణ అవతరణ దినోత్సవం

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఈ నెల 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ పార్టీ వివిధ విభాగాల శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక రైల్వే గేట్ వద్ద పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ, ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నట్టు తెలిపారు.మున్సిపల్ చైర్మెన్,వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు, కో. ఆప్షన్ మెంబెర్స్, పట్టణ కమిటీ నాయకులు,మహిళ విభాగం, బీసీ ఎస్సీ ఎస్టీ విభాగాల రైతు, కార్మిక,మైనారిటీ, విద్యార్థి, యువజన, సోషల్ మీడియ, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్కు క్రీడాకారులు ఎంపిక




నవతెలంగాణ- ఆలేరు టౌన్

మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ లెవెల్ టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్లో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మొదటి మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మోటకొండూరు మండలం సొల్లేరు గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎంపికయ్యారు. రెండవ మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కి యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన చింటూ ఎంపికయ్యారు. కప్ను బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ పూల శ్రవణ్, మహేంద్ర యువసేన అధ్యక్షులు జూకంటి వెంకటేష్, దయ్యాల సంపత్,జింకల భరత్, ఎండి మహమూద్, ఎండి ఫయాజ్, పల్లె మహేష్, చింటూ, టోర్నమెంట్ ఎంపర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు కాదు.. తెలంగాణ విషాద ఉత్సవాలు

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య



నవతెలంగాణ -యాదగిరి గుట్ట

బీఆర్ ఎస్ నిర్వహించేది తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కాదని తెలంగాణ విషాద ఉత్సవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లడుతూ తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను జరిపే అర్హత కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు.దశాబ్ద కాలంలో అన్ని విషయాల్లో అన్ని వర్గాల వారికి కేసీఆర్ మోసం చేశారన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. ఈ తొమ్మిది ఏళ్ల ఈ కేసీఆర్ పరిపాలనలో పేద,మధ్య,దళిత,మైనార్టీ వర్గాలను అన్ని రకాలుగా మోసం చేశారని తెలిపారు. రాష్ట్రం వస్తేనే చాలు అన్న కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తా అని చెప్పి దళిత ముఖ్యమంత్రి చేయకపోవడం,ఇప్పుడు దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని చెప్పి,దళిత బంధు ఇస్తానని చెప్పి మరోసారి మోసం చేయాలనుకుంటున్నారని విమర్శించారు.రైతులను నట్టింట ముంచేసాడని, రుణమాఫీ చేయలేదని అన్నారు.మైనార్టీ లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ మాట ఊసే లేదన్నారుఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు.మిషన్ భగీరథ మిషన్,కాకతీయ పేరు మీద పెద్ద ఎత్తున డబ్బులు దండుకొని వచ్చే ఎలక్షన్లలో ఖర్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డాడు.కేసీఆర్ కు చిత్త శుద్ధి ఉంటే ఈ ఆరు నెలల్లో మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.



బడిబాటపై గ్రామసభ

ఆలేరు టౌన్:ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బడిబాట సందర్భంగా గ్రామ సభ నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఎస్ నారాయణ, ఎస్ఎంసి చైర్మన్ సీస గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామసభకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక మున్సిపల్ సిబ్బంది, ఎస్ ఎం సి సభ్యులు హాజరయ్యారు. 3వ తేదీ నుండి నిర్వహించదలచిన బడి బాట,ఈ విద్యా సంవత్సరంలో చేయబోయే పనుల గురించి కార్యాచరణ ప్రణాళిక గురించి చర్చించారు .

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పాఠశాలల ఎస్ ఎం సి చైర్మన్లు, ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సాగర్ రెడ్డి, కోటగిరి శేఖర్, యోగేశ్వర్ రావు, హరనాథ్ రెడ్డి, మంద సోమరాజు, ఖాజా అలీ, నవీన్ కుమార్, రవి, శోభారాణి, భారతమ్మ నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉరకలు వేసిన వీరేశం అభిమానులు...



- ఘనంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు
- వాడెవ్వడు వీడెవ్వడు వీరేష్ అన్న కు అడ్డెవ్వడు... అంటూ నినాదాలు
- వీరేశం అభిమానుల భారీ ర్యాలీ
- నకిరేకల్ కు ర్యాలీగా వెళ్లిన కార్యకర్తలు

నవతెలంగాణ -రామన్నపేట

ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉరకలు వేస్తూ గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ మాజీ అధ్యక్షులు గంగుల వెంకటరాజా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లికార్జున రైస్ మిల్ నుండి సుభాష్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వాడెవ్వడు వీడెవ్వడు వీరేష్ అన్నకు అడ్డెవ్వడు అంటూ గట్టిగా నినాదించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గంగుల వెంకట రాజారెడ్డి, బెస్త సేవా సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూస బాలకిషన్ మాట్లాడుతూ ఒక్క పిలుపుతోనే వీరేశన్న అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావడం చూస్తుంటే ఆయన పట్ల వారికి ఉన్న అభిమానానికి నిదర్శనం అన్నారు. ఎక్కడికి అక్కడ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తమ సొంత ఖర్చులతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు వాల్ పోస్టర్లను ప్రింట్ చేయించి అంటించారన్నారు. వేముల వీరేశం ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు అంకుటిత దీక్షతో పనిచేస్తామని ప్రతిజ్ఞ పునారన్నారు. అనంతరం 200 కార్లతో, 300 బైక్లతో 3వేల మంది ర్యాలీగా నకరికల్లు బయల్దేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు గోదాసు శిరీష పృథ్వీరాజ్, చిల్లర కైలాసం ఎంపీటీసీలు రేహాన్, మాదూరి జ్యోతి రామచంద్రరావు, పూస బాలమణి, రచ్చ లక్ష్మణ్, దండిగళ్ల సత్తయ్య, పిట్ట రాంరెడ్డి,



మధుసూదన్ రావు, యాదిరెడ్డి, కేషవాదాసు వెంకటేష్, అలకుంట్ల రాజు, కునూరు సాయిగౌడ్, పెద్దబోయిన వెంకటేష్, గోలుసుల ప్రసాద్, మోటే రమేష్, లెంకల ప్రవీణ్, కొమ్ము శఖర్, సాల్వేరు లింగం, వైద్యం సాయి, రాపోలు ఉపేందర్, సాల్వేరు ప్రవీణ్, అజర్, కేస కిరణ్, కేశవదాసు ఉదయ్, జవ్వాజి శ్రీకాంత్ వివిధ గ్రామల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులను పరామర్శించిన విహెచ్

- భువనగిరి జైలు వద్ద నిరసన
- ఎట్టికేలకు అనుమతించిన జైలు అధికారులు



నవతెలంగాణ - భువనగిరి

రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని గత కొద్ది కాలంగా శాంతియుతంగా ధర్నాలు చేస్తుంటే అక్రమ కేసులు బనాయించి రైతులను 14 రోజుల రిమాండ్ భువనగిరి సబ్ జైలులో వేశారు. గురువారం భువనగిరికి పీసీసీమాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు, టీపీసీసీ మైనార్టీ మాజీ అధ్యక్షులు కాజా ఫక్రుద్దీన్ వచ్చారు. రైతులను పరామర్శించడానికి భువనగిరి సబ్ జైలు వద్దకు వచ్చారు. జైలు అధికారులు లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో సబ్ జైలు వద్దనే 40 నిమిషాల పాటు శాంతియుతంగా విహెచ్ ధర్నా చేశారు. అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా కాస్త ఉధృతం మారుతుండడంతో స్పందించిన అధికారులు లోనికి అనుమతించారు. రైతులను కలిసిన అనంతరం ఆయన విలేకరుల తో మాట్లాడారు. వెంటనే భేషరతుగా రైతులను విడిచిపెట్టాలని కోరారు. వారిపై అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలైన్మెంట్ మార్చాలని లేకపోతే భూములు కోల్పోతున్న రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు ఒక్క రాయగిరి గ్రామంలోని రైతులు మూడుసార్లు వివిధ రూపంలో భూములు కోల్పోవడం బాధాకరమన్నారు. రైతులకు మేలు జరిగే విధంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ పట్టణ అధ్యక్షులు బిస్కుంట్ల సత్యనారాయణ రైతు కుటుంబీకులు పాల్గొన్నారు.

ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



- ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ కేంద్ర కమిటీ సభ్యులు

కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -తుర్కపల్లి

ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులకు నష్టం చేసే నూతన మోటార్ వాహన చట్టం -2019ను రద్దు చేయాలని అల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ఆ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో జూన్1 ,1974న ఏఐఆర్టీబ్ల్యూఎఫ్ ఏర్పాటైందన్నారు.నాటి నుంచి ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమస్యలపైన నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం అని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమస్యలు మరింత పెరిగాయని వాహనాల ఖరీదు ను, ఇన్సూరెన్స్,ఫిట్ నెస్, రోడ్ టాక్స్,రిజిస్ట్రేషన్ లాంటి అనేక ఖర్చులను విపరీతంగా పెంచిందని తెలిపారు. మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్టు ట్రాన్స్ పోర్ట్ కార్మికుల పై నూతన మోటార్ వాహన చట్టం - 2019 ని తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించే పనికి బదులు డ్రైవర్సను కఠినంగా శిక్షించే విధంగా , లక్షల రూపాయలు ఫైన్ లను వేసే విధంగా చట్టం కేంద్రం తీసుకువచ్చిందన్నారు. దిన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ నెల1 నుండి 30 వరకు ఘనంగా నిర్వహించాలని ,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జెండాను ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన బలరాం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు పోతారాజ్ జహంగీర్,మండల కన్వీనర్ తూటీ వెంకటేశం , ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు గుండెబోయిన రమేష్ పల్లపు కనకయ్య కృష్ణమూర్తి గణేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

- సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు, ఏపీడి శ్యామల



ఆలేరురూరల్: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు, ఏపీడి శ్యామల అన్నారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో పర్యావరణహిత జీవనశైలి పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సాధ్యమైనంత వరకు పర్యావరణం కాలుష్యం కాకుండా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. గ్రామంలోని కాళ్ల కుంట చెరువులో పూడిక తీస్తున్న ఉపాధి హామీ కూలీలు, రైతులతో మాట్లాడారు. చెరువులో పూడిక తీస్తున్న తీరును పరిశీలించి చెరువు మట్టి రైతులు తమ యొక్క పొలంలో వేసుకున్నట్లయితే రైతులు యొక్క భూమి సారం పెరిగి అధిక దిగుబడి వస్తుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకట కిషన్ ,ప్రాజెక్టు మేనేజర్ అయిల్ అలీ, టెక్నికల్ అసిస్టెంట్ రామచంద్రయ్య చారి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత ,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రైతులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అనాజిపురంలో రైతువేదికను పరిశీలించిన అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రైతు వేదికను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ గ్రామంలోని పెద్ద చెరువును పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దశాబ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



బట్టుపల్లి శ్రీను ఆశయంతో మతోన్మాద రాజకీయాలను తిప్పి కొడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలో పేద ప్రజల కోసం భూపోరాటాలు చేసి అనేకమంది పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించిన గొప్ప నాయకుడు బట్టుపల్లి శ్రీనివాస్ అని వారి ఆశయ సాధనతో మతోన్మాదంపై పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవనం వద్ద బట్టుపల్లి శ్రీనివాస్ 12వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం రోజు రోజుకు పెరుగుతుంది అని లౌకిక భారతదేశాన్ని మతోన్మాద దేశంగా మార్చాలని కుట్ర చేస్తుందన్నారు బిజెపి అని అదేవిధంగా దేశానికి పతకాలు సాధించిన రెజ్లర్లు దాదాపు 20రోజులకు పైగా వారికి న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం మాత్రం వారిపై పోలీసులను ఉశిగొలిపి అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అని వారు అన్నారు. భువనగిరి జిల్లా వ్యాప్తంగా అనేకమంది పేద ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ వ్యాప్తంగా వందల ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతున్న అధికారులు మాత్రం స్పందించడం లేదు అని బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయంతో మరో భూపోరాటం చేయాలని వారు అన్నారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సీనియర్ నాయకులు గద్దె నర్సింహ, జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్, పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, దండు గిరి,గంధమల్ల మాతయ్య, దండు పద్మారావు, దండు యాదగిరి, ఆడెపు గిరి, కల్లూరి నాగమణి, దండు స్వరూప, దండు ధనలక్ష్మి, కొలుపుల కృష్ణ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కోరారు. గురువారం కలెక్టరేట్లో ఆలేరు నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ 2 వ తేది నుండి 22 వ తేది వరకు (21) రోజుల పాటు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా, వివిధ శాఖల ద్వారా ఘనంగా, పండుగ వాతావరణం లో నిర్వహించాలని. ఇట్టి ఉత్సవాల ప్రజలందరూ విస్తృతంగా పాల్గొనే విధంగా చూడాలని అందరు ప్రజా ప్రతినిధుల ను కోరారు. రైతు దినోత్సవం రోజు , చెరువుల పండుగ రోజు ఎక్కువ సంఖ్య లో ప్రజా భాగస్వామ్యం ఉండేవిధంగా చూడాలని కోరారు. అన్ని శాఖల ద్వారా తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించాలనారు. ఈ సమావేశం లో జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , ఆర్డీవో భూపాల్ రెడ్డి, యాదగిరిగుట్ట జడ్పిటిసి తోటకూర అనురాధ, ఆలేరు నియోజకవర్గం లోని ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసిలు, ఎంపీడీవో, తాసిల్దార్ ,అధికారులు పాల్గొన్నారు



మన్నె వారి పంపు గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పైళ్ల

నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలం మన్నేవారి పంపు గ్రామంలో బొడ్రాయి, పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని పాండు, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, అనంతారం సర్పంచ్ చిందమ్ మల్లికార్జున్, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, కేశపట్నం రమేష్, కస్తూరి పాండు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజల కలలు సాకారమవుతున్నాయి

- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావతోటే ప్రజల కలలు సహకారం
- 60 ఏండ్లకు పైగా వివక్షకు గురైతే తొమ్మిదేండ్లలో అభివృద్ధి వైపు పయనం
- దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల కలలు సహకారం అవుతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. 60 ఏండ్లుగా ఈ ప్రాంతం వివక్ష గురైందని ఆవేదన వ్యక్తపరచారు. తొమ్మిదేండ్లలో రాష్ట్ర అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. రైతు బంధు, రైతు బీమా , దళిత బంధు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో పాటు రోడ్లు, నీటిపారుదల మౌలిక సదుపాయాల కల్పనలో యాదాద్రి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. అధికారులు ప్రజల అండదండలతోటే సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ ప్రజల కనులలో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు కెసిఆర్ నిర్దేశాల మేరకు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు ప్రయాణించేటట్టు చేసి అగ్ర భాగాన నిలబెడుతున్నామన్నారు.



నియోజకవర్గంలో నీటిపారుదల గురించి వివరించండి ?

నృసింహ సాగర్ కింద భువనగిరి నియోజకవర్గంలో 312 చెరువులు నింపడంతో పాటు 23 వేల ఎకరాలకు ఆయకట్టుకు నీరు అందుతుంది. హై లెవెల్ మెయిన్ కెనాల్ ద్వారా నీటి పారుదల జరుగుతుందన్నారు. సొంత నిధులతో మూసి తర్వాత ప్రాంతంలో గుర్రపు డెక్క ఆకులను తొలగించాం.

మౌలిక సదుపాయాలు?

నియోజకవర్గంలో 271.21 కిలోమీటర్లు నూతన రోడ్లు వేశామన్నారు. 8762.60 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. భువనగిరి పట్టణం తో పాటు పోచంపల్లి పట్టణం రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయన్నారు. వలిగొండ పట్టణంలో రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు టెండర్ కూడా పూర్తయింది.

జిల్లా కేంద్రమైన భువనగిరి అభివృద్ధి?

మున్సిపాలిటీ లో రాష్ట్రంలోనే అభివృద్ధి కలిగిన మున్సిపాలిటీగా ముందుకు పోతుందన్నారు. అభివృద్ధిని రాష్ట్ర అసెంబ్లీలోనే కేటీఆర్ ప్రస్తావించిన విషయం అందరికి తెలిసిందే . రూ. 20 కోట్లతో జిల్లా కేంద్రంలో రోడ్డు వెడల్పు జరిగింది. రూ. 91 లక్షలతో పార్కుల అభివృద్ధి. జిల్లా కేంద్రం ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం, ఫిజియోథెరపీ, నవజాత శిశువుల కేంద్రం ఏర్పాటయ్యింది. ప్రభుత్వ ఆసుపత్రిలో గతం కంటే ఎక్కువగా కాన్పులు జరుగుతున్నాయి. బస్తి దవఖాన్లు ఏర్పాటు చేశాం. ఎన్నో ఏళ్లుగా ఉన్న అర్బన్ కాలనీ సుమారు రెండు కోట్లతో భూనిర్వాసితులకు రోడ్డు వేయడానికి మంజూరైంది. భువనగిరి పెద్ద చెరువు కట్ట సుందరీకరణ జరిగింది. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో మురుగు కాలువలు రోడ్లు కల్వర్ట నిర్మాణం జరుగుతుంది. మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి పురాతనమైన మెట్ల బావిని సుందరీకరణ చేయడంతో పర్యాటకులు పెద్ద ఎత్తున వస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా స్థలాన్ని అభివృద్ధి చేస్తున్నాం. పనులు త్వరలోనే పూర్తవుతాయి.

బీబీనగర్ మండలంలో అభివృద్ధి గురించి చెప్పండి?

బీబీనగర్ పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు డ్రైనేజీ కోసం అధిక నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు బీబీనగర్ చెరువును పటిష్టం చేయడం సుందరీకరణ చేయడం జరుగుతుందన్నారు ఎయిమ్స్ లో వైద్యం అందే విధంగా కృషి చేస్తున్నాం. ప్ర పోచంపల్లి అభివృద్ధి పోచంపల్లి రోడ్డు వెడల్పు తో పాటు మూసీ కాలువ ద్వారా మీరు చివరి భూముల వరకు అందేటట్లు చేశాం. పోచంపల్లి చెరువును త్వరలోనే సుందరీకరణ చేస్తాం. చేనేత పరిశ్రమ కోసం అత్యాధునిక సాంకేతిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తాం. నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాలకు రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాం. పరిశ్రమల కాలుష్యం ద్వారా చెరువులు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాం.

నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

- ఇప్పటికీ సగం ధాన్యం కల్లాల్లోనే
- ఇబ్బందులు పడుతున్న రైతులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఏప్రిల్ 21న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించి నేటికీ 42 రోజులు అవుతున్న సగం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో యాసంగి సీజన్ లో 2 లక్షల 84 వేల ఎకరాలలో వారి సాగు చేయగా 5 లక్షల 97,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. దిగుబడిలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అధికార యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకొని ఏప్రిల్ లో నెలలో ప్రారంభించి జూన్ లోగా పూర్తి చేయాలనుకున్నారు . ఇప్పటివరకు 2 లక్షల 96 వేల 661 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా 2 లక్షల 78,685 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు. ఇంకా 17,975 మెట్రి టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని మిల్లులకు తరలించాల్సిందన్నారు. ఇప్పటివరకు 31,766 మంది రైతులకు గాను 150 కోట్ల 76 లక్షల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 89 లక్షల 71వేల 885 గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

అకాల వర్షాలతో అన్నదాత కుదేలు...

జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు నత్తనడకన నడుస్తుండడం లారీల కొరత కారణం తోడవడంతో ఇల్లులకు ధాన్యం సకాలంలో చేరడం లేదు. తేమ, తరుగు పేరుతో కిలో నుంచి 5 కిలోల వరకు రైస్ మిల్లర్లు కట్ చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళనలు ఉన్నారు. మరోకవైపు అకాల వర్షంతో రైతులు వడ్లను ఆరబెట్టినప్పటికీ వరదల వలన కొంత నష్టం జరుగుతుంది. మళ్లీ వాటిని ఆరబెట్టాల్సి వస్తుంది. నెలల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాలలోనే నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. జూన్ నెల ప్రారంభం కావడం తో ఋతుపవనాలు వచ్చినట్లయితే వర్షాలతో ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.

రైతుల ఆందోళనలు.....

తరుగు పేరుతో 5 కిలోల ధాన్యాన్ని తగ్గించడానికి నిరసిస్తూ అనాజిపురం గ్రామ రైతులు భువనగిరి చిట్యాల రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పోచంపల్లి మండలంలో కొనుగోలు కేంద్రంలో జాప్యం తరుగు పేరుతో ధాన్యం కట్ చేయడం నిరసిస్తూ ధర్నా చేశారు. బీబీనగర్ మండలం మాదారం గ్రామం చెందిన రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రాజాపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో జాబితాన్ని నిరసిస్తూ తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు.

జిల్లా వ్యాప్తంగా 324 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

సివిల్ సప్లై మేనేజర్ గోపికృష్ణ

జిల్లా వ్యాప్తంగా వారి ధాన్యమును కొనుగోలు చేయడానికి 324 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఐకెపి ఆధ్వర్యంలో 86, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 228, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (రైతు నిర్మిత సంస్థ) ఆధ్వర్యంలో 10 కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఇప్పటివరకు 22 కేంద్రాలలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి మూసివేశాం. 302 కేంద్రాలలో కొనుగోలు కొనసాగుతుంది. 75 శాతం కొనుగోలు చేశాం.



పది రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి...

324 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పుడు వరకు 22 కొనుగోలు కేంద్రాల ను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి మూసివేశాం. వారం పది రోజులలో మిగతా 50 వేల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి, ప్రక్రియను పూర్తి చేస్తాం. తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు తరలితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

రీజనల్ రింగ్ రోడ్ ఆందోళనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయండి

నవతెలంగాణ - భువనగిరి

రీజనల్ రింగ్ రోడ్డు ఆందోళన పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సీపీఐ సమితి జిల్లా కమిటీ సభ్యుడు ఏశాల అశోక్‌గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు సంవత్సరాలుగా రీజనల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్పులని భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వరుసగా ఆందోళనలు నిర్వహిస్తున్న సందర్భంలోజిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భూ నిర్వాసితులు నిరసన ధర్నా నిర్వహిస్తున్నారు. జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి బయటకు వస్తున్న సందర్భంలో వినతి పత్రం ఇవ్వడానికి నిరసనకారులు ప్రయత్నం చేశారని, దానిపైన తోపులాట జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ఆరుగురు పైన నాన్ బెయిలుబుల్ కేసులు నమోదు చేశారని రైతుల సమస్యలు పరిష్కరించకపోగా రైతుల పైన కేసులు పెట్టడం సరైనది కాదని పేర్కొన్నారు. పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు.

పల్రె మైసమ్మ ఆలయం గడప తలుపుల ప్రతిష్ఠాపన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలోని కొలనుపాక రోడ్డు, వ్యవసాయ క్షేత్రాల వద్ద పల్రె మైసమ్మ ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా గురువారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కడప ఎత్తుట తలుపుల ప్రతిష్ఠాపన నిర్వహించారు. అంతకుముందు ఆలయ పూజారులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎలుగల రామచంద్రయ్య, మాధవరెడ్డి , బిక్షపతి, ఎలుగల చంద్రయ్య ఎలుగల శ్రీనివాస్, ఎలుగల మహేందర్, యేలుగల కుమారస్వామి, నంద గంగేష్,యేలుగల వెంకటేష్ పాల్గొన్నారు.

వృద్ధుల కోసం బెంచీలను ఏర్పాటు

నవతెలంగాణ - రాజాపేట

రాజపేట మండలం సోమారం గ్రామంలో బొడ్రాయి దుర్గమ్మ, పోచమ్మ బోనాల ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా బీతోజు బ్రహ్మచారి జ్ఞాపకార్థంగా వారి మూడవ కుమారుడు సీనియర్ జర్నలిస్ట్ బీతోజు భాస్కర్ చారి తనవంతు సహాయంగా వృద్ధుల సౌకర్యార్థం ఆలయాల వద్ద బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుమండ్ల కిషన్, శీలం గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - భువనగిరిరూరల్

2022-23 విద్య సంవత్సరంలో బోధన ఫీజు, ఉపకార వేతనాలు కోసం దరకాస్తు చేసుకోని ఎస్సీ విద్యార్థులు జూన్ 15వ తేది వరకు మరో సారి అవకాశం కల్పించినట్లు ఎస్సీ సంక్షేమ అధికారి జయపాల్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 వతేది వరకు ఈపాస్ వెబ్సైట్ దరఖాస్తు చేసుకోవడం కోసం ఆదుబాటులో ఉంచినట్లు చెప్పారు. దింతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దశరథకు పరామర్శ

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన గాజుల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుమారుడు గాజుల దశరథ ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే జెడ్పిటిసి కుడుదుల నగేష్ గురువారం పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ గౌస్ ,పల్లె సంతోష్ కుమార్ ,గాజుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లేష్‌ని పరామర్శించిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మండల కేంద్రంలో గురువారం, ఇటీవల గుండె సంబంధిత సమస్య కారణంగా, స్టంట్ వేయించుకొని యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న, ఆలేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటా కొండూరు మండల వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, ఆలేరు పి ఎస్ సి ఏ డైరెక్టర్ కట్టగుమ్మల సాగర్ రెడ్డి , బీసా కృష్ణంరాజు,కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, మాజీ ఎంపీపీ క్యాసగళ్ల అనసూర్య, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్య సాగర్, ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

2023-24 విద్య సంవత్సరంగాను బీసీ వసతి గృహంలో చేరడం కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ బీసీ వసతి ఉన్నట్లు చెప్పారు. అసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్ www.bchotels.cgg.gov.in సంప్రదించాలని కోరారు.

జిల్లాలో మూడు రోజులు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని స్థానిక పబ్లిక్ క్లబ్ నందు ఈ నెల 8 నుండి 10 వరకు మూడు రోజుల పాటు మృగశిర కార్తెను పురస్కరించుకొని చేపలు, రొయ్యలు ఆహార పండగ నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి టి. రూపేందర్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, మత్స్యకారులు పాల్గొంటారని పుర ప్రజలు కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ మూడు రోజులు సందర్శకులకు రుచికరమైన చేపల వంటకాలు, రొయ్యలు బిర్యానీలు, చేపల వేపుడు, చేప పకోడీలు, పచ్చళ్ళు, వడలు అలాగే ఇతర వంటకాలు, ప్రదర్శన, విక్రయం చేపట్టనున్నట్లు తెలిపారు.అదే విధంగా చేపలు,రొయ్యల వంటకాల్లో అనుభవం ఉన్నవారు స్టాల్ ఏర్పాటు చేయదలిస్తే జిల్లా మత్స్య శాఖ కార్యాలయం యందు సంప్రదించి ఇతర వివరాలకు 9502823878 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దవూర

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది.వివరాల ప్రకారం పెద్దగూడెం గ్రామానికి చెందిన మల్రెడ్డి నారాయణ రెడ్డి (43) పెద్దవూర మండల కేంద్రంలో సొంతఇల్లు కట్టుకొని ఫంక్షన్ హాల్ నడుపుకుంటు గత 4 ఏళ్లుగా ఉంటున్నాడు.గురువారం రాత్రి పెద్దగూడెం వెళ్ళివస్తుండగా మండల కేంద్రం లోని సాగర్ రోడ్డు చౌరస్తా సమీపంలో ఆగివున్నలారీని బైకుపై వస్తూ వెనుక నుంచి ఢీ కొట్టాడు తలకు బలమైన గాయాలు కావడం తో అక్కడి కక్కడే మృతి చెందారువిషయం తెలుసుకున్న పోలీసులు మృత దేహన్ని నాగార్జున సాగర్ కమలా నెహ్రు ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు.ఈ విషయం మై దర్యాప్తు చేయాల్సి ఉంది.

చిన్నారులను ఆశీర్వదించిన దైద రవీందర్

నవతెలంగాణ- రామన్నపేట



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు మిర్యాల మళ్లేష్ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. నకిరేకల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దైద రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నార్కెట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మేడి రవి చంద్ర పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పున్న రమేష్, నల్ల వెంకట్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, పిట్ట వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పున్న నర్సింహ, సైదులు, దోమాటి లింగారెడ్డి, మిర్యాల నరేష్, భాస్కర్, మిర్యాల వెంకటేష్, కిరణ్, హరీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయానికి భూమి పూజ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామంలో దుర్గమ్మ ఆలయానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పీఠాన్ని ట్రాక్టర్లు పెట్టి ఊరేగింపుతూ మహిళలు పీఠంపై నీళ్లు పోసి టెంకాయ కొట్టారు. గ్రామస్తులు పూజలో పాల్గొని హెూమం కల్చారు గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ప్రమీల దేవి ఆలయ నిర్మాణానికి దాతగా ముందుకు వచ్చారు. డిసెంబర్ నాటికి ఆలయ నిర్మాణం సొంత డబ్బులతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. .అనంతరం గ్రామ ప్రజలు ప్రమీలాదేవికి కృతజ్ఞతలు తెలియజేశారు . అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్, విఖ్యాత్ వెంచర్ సూపర్వైజర్ శ్రీనివాస్ రావు, రిటైర్డ్ జడ్జి కందుల రామ నర్సయ్య ఆలయ కమిటీ సభ్యులు సుధ గాని సతరాజయ్య బుగ్గ నవీన్ కందుల గోవర్ధన్,మొగులగాని నర్సింలు ,సీత శ్రీహరి, సైదాపురం సురేష్, బోడ విజయ్ ,అంగడి బిక్షపతి వార్డు సభ్యులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి లక్షా10వేల విరాళం

నవతెలంగాణ - అడ్డగూడూర్

మండల పరిధిలోని కోట మర్తి గ్రామంలో జరిగే బొడ్రాయి పండుగకు తన వంతు సహాయంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి రూ. లక్షా116 విరాళాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో పంజాల రాములు ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అదే గ్రామంలో ఎన్నారం అంజయ్య ఆరోగ్యం గురించి తెలుసుకున్న ప్రీతం వెంట మండలాధ్యక్షులు పోలిపోయిన లింగయ్య యాదవ్ పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ నాయకురాలు మరణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగర్ గారి ప్రీతం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లం బట్ల రవీందర్రావు, గూడెపు పాండు, జానకిపురం ఎంపీటీసీ బాలమ్మ, సమ్మయ్యపాశం యాదమ్మ సత్యనారాయణ, కోట మర్తి స్థానిక సర్పంచ్ చిప్పలపల్లి బాలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 296వ రోజుకు చేరింది . ఈ దీక్షకి ఇంజనరేష్, చల్లురిచిన్నపోచయ్య, గంధమల్లవెంకటేశం, కలకుట్లకొమురయ్య , బల్లనరహరి, కటకంనగేష్, కటకంశివ , కటకంప్రశాంత్, కటకంగణేష్ , బల్లబలరాజు, లెల్లెపటిపాపిరెడ్డి, సత్యనారాయణ మద్దతు తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ ,గుర్రం సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా కవిత

నవతెలంగాణ-నాంపల్లి



ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ఉపాధ్యక్షురాలుగా నాంపల్లి మండలం రేఖ్యా తండ గ్రామానికి చెందిన రమావత్ కవితను ఎన్నుకున్నారు. కవిత ప్రస్తుతం ఆశా వర్కర్ నాంపల్లి మండల అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. బుధవారం జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు చేసే వాళ్లకు గుర్తింపు లభించిందని మరెన్నో ఉద్యమాలకు బాధ్యత పెరిగిందన్నారు. ఆమె ఎన్నిక పట్ల సిఐటియు మండల కమిటీ అభినందనలు తెలియజేసింది. అదేవిధంగా జిల్లా కమిటీలోకి కోరే లలిత, మమత, ఎన్నికయ్యారని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి తెలియజేశారు. వారందరికీ సీఐటీయూ మండలం కమిటీ పక్షాన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదుళ్ళ సునీత, ఎదుళ్ళ కవిత, వెంకటమ్మ, అలివేలు, శోభ, సైదమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పెద్దవూర

మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి నేడు పెద్దవూర మండల కేంద్రంలో నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై పాలాభిషేక కార్యక్రమంలో భారీస్థాయిలో నిర్వహిస్తున్నట్టు మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి తెలిపారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చందంపేట



చందంపేట మండలం పాత తెల్దేవారిపల్లి గ్రామం సర్పంచ్ సోదరి వివాహంలో గురువారం దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దివాస్

నవతెలంగాణ-చందంపేట

దశాబ్ది ఉత్సాహాలలో భాగంగా సురక్ష దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పరుషరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చందంపేట, నేరేడుగొమ్ము మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ మెంబర్లు, ఎంపీపీ లు, జెడ్పిటిసి, అన్ని పార్టీల నాయకులు, యూత్ క్లబ్ మెంబర్లు యువకులు ప్రజలు తదితరులు జిల్లా పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించనున్న కార్యక్రమానికి సాయంత్రం 5 గంటల లోపు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ధైర్య సాహసాలు కనబరిచిన 6 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన బాల, బాలికలు జాతీయ అవార్డు కోసం అక్టోబర్ 15వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ కేవీ.కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. www.iccw.co.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాల రక్షాభవన్ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పై సమీక్ష

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది వేడుకల సందర్భంగా దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష సమావేశాన్ని మండల ఎంపీపీ కురుమ మణి వెంకన్న గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని దేశానికి తెలియజేశాలా గ్రామ గ్రామాన నిర్వహించాలని సూచించారు. ఈ దశాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో కేంద్రంపై ఇతర రాష్ట్రాలు పోరాడాలని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం కేసీఆర్ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీ.హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో జి.శోభారాణి, ఎస్సై ముత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, ఏవో గణేష్, వీవో బీ. రవి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మైనారిటీ గురుకులాల్లో లెక్చరర్ ఉపాధ్యాయులు గా పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి టీ. విజయేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాలు కళాశాల లో పని చేయుటకు అన్ని సబ్జెక్టు ల టిజిటి, పిజిటి, జేఎల్ స్టాఫ్ నర్స్ కోసం మహిళా పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అభ్యర్థుల విషయ పరిజ్ఞానం,బోధనా నైపుణ్యం, అనుభవం ఆంగ్ల భాషా పరిజ్ఞానం, డెమో ,ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి అవుట్ సోర్సింగ్ విధానం లో అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు అన్ని ధ్రువపత్రాలతో కూడిన దరఖాస్తులను ఏదైన మైనారిటీ కళాశాల లో గాని, రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్, అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ హెచ్-కంప్యూటర్ సర్వీసెస్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ, క్లాక్ టవర్, నల్లగొండ లేదా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయము, రూమ్ నెం. 42, సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, దురాజ్ పల్లి నందు ఈ నెల 4న సాయంత్రం 5గంటలలోగా సమర్పించాలనితెలిపారు.

దశాబ్ది ఉత్సవాల్లో గుత్తాకు అవమానం

- ఫ్లెక్సీలో ఫోటో పెట్టకపోవడం వర్గ పోరుకు నిదర్శనం
- ప్రోటోకాల్ పాటించని పురపాలక సంఘం

నవతెలంగాణ-నల్లగొండ



ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో జిల్లా కేంద్రంలో శాసనమండలి చైర్మెన్ గుప్త సుఖేందర్‌రెడ్డికి అవమానం ఎదురయింది. దశాబ్ది ఉత్సవాల ఫ్లెక్సీలో గుత్తా ఫోటో పెట్టకపోవడం మరో మారు బీఆర్ఎస్ వర్గ పోరుకు నిదర్శనమైంది. నల్లగొండ పురపాలక సంఘం ప్రోటోకాల్ పాటించకుండా గుత్తాను అవమానపరిచింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల వేళ నల్లగొండలో బీఆర్ఎస్ వర్గ పోరు వీధి కెక్కింది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రం నల్లగొండలో ప్రధాన రహదారిపై పురపాలక సంఘం ఆధ్వర్యంలో భారీ స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలతో పాటు స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఫోటోలను పెట్టారు. జిల్లా కేంద్రంలో అధికారికంగా జరిగే దశాబ్ది ఉత్సవాల్లో జాతీయ పతాకావిష్కరణ చేయనున్న శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఫోటో మాత్రం ప్రధాన ఫ్లెక్సీలో పెట్టకపోవడం బీఆర్ఎస్ వర్గ పోరుకు నిదర్శనంగా నిలిచింది. కేవలం ప్రధాన ఫ్లెక్సీకి అనుబంధంగా ఉన్న చిన్న రోడ్ సైడ్ ఫ్లెక్సీలో గుత్తా సుఖేందర్‌రెడ్డి ఫోటోను కౌన్సిలర్లతో కలిపి పెట్టగా, దానిని సైతం ప్రధాన ఫ్లెక్సీ క్లాత్‌తో కనిపించకుండా ఏర్పాటు చేశారు. కనీసం శాసనమండలి చైర్మెన్ ప్రోటోకాల్ సైతం పురపాలక సంఘం పాటించకుండా గుత్తాను అవమానించేలా రూపొందించిన ఫ్లెక్సీ వెనుక స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఒత్తిడే కారణమంటూ గుత్తా వర్గీయులు ఆరోపిస్తున్నారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి కంచర్లకు పోటీగా నల్లగొండ నుండి రానున్న ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశిస్తున్న నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగానే మున్సిపాలిటీ స్వాగత ఫ్లెక్సీలో సుఖేందర్‌రెడ్డి ఫోటోను కనిపించకుండా చేశారని గుత్తా వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు జిల్లా కేంద్రంలో అధికారికంగా జరిగే అధికారిక ఉత్సవాల్లో మండలి చైర్మెన్ సుఖేందర్‌రెడ్డియే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న వేళ రేగిన ఈ ఫ్లెక్సీ వివాదం ఉత్సవాలపైన, పార్టీ కార్యక్రమాలపైన ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపుతోందోనన్న చర్చను రేకెత్తించింది. గత శ్రీరామనవమి వేడుకల్లోనూ నల్లగొండ రామాలయం ఫ్లెక్సీలలో గుత్తా సుఖేందర్‌రెడ్డి ఫోటో పెట్టకపోవడం వివాదాస్పదమైంది. మరోవైపు పురపాలక సంఘం స్వాగత ఫ్లెక్సీకి కొద్ది దూరంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన గుత్తా అమిత్‌రెడ్డి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల ఫ్లెక్సీలో మాత్రం ఎమ్మెల్యే కంచర్ల ఫోటో ఏర్పాటు చేయడం గమనార్హం. ఇటీవల గుత్తా అమిత్‌రెడ్డి నల్లగొండ సెగ్మెంట్‌లో తన కార్యకలాపాలు ముమ్మరం చేయడం సహజంగానే సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్లలో అసహనాన్ని రగిలించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల సన్నాహాల సమీక్ష పేరుతో గుత్తా సుఖేందర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సహ ఇతర జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తదుపరి రోజునే కలెక్టరేట్‌లో కంచర్ల భూపాల్‌రెడ్డి సైతం అధికారులతో సమీక్ష చేశారు. అదే రోజు ఉత్సవాల జిల్లా నోడల్ అధికారి పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మరొక సమీక్ష నిర్వహించారు. పోటా పోటీ సమీక్షలతో అధికారులు సైతం అసహనానికి గురయ్యారు. నేటి నుండి 21 రోజులపాటు రాష్ట్ర అవతరణ ఉత్సవాలు జరుపుకోవాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం జిల్లా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టింది.

గ్రూప్ వన్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అదనపు ఎస్పీ కేఆర్కే.ప్రసాదరావుతో కలిసి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 న రోజు జరిగే పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 51 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు 16095, మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్టు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని విద్యుత్, త్రాగు నీరు, తదితర సౌకర్యాలు ఉండేల సరి చూసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఏలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పిల్లలకు వైఎస్సార్ తెలంగాణ, గడపగడపకు ఏపూరి

నవతెలంగాణ-తిరుమలగిరి

జూన్ 10 నుండి 100 రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పల్లె పల్లె కు వైఎస్సార్‌టీపీ, గడప గడపకు ఏపూరి అనే కార్యక్రమాన్ని 100 రోజులు. నిర్వహిస్తున్నామని ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఏపూరి సోమన్న తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి భూత్ స్థాయి, గ్రామస్థాయి నిర్మాణమే లక్ష్యంగా రాజన్న అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తామన్నారు. షర్మిలమ్మ నాయకత్వంలో తెలంగాణలో సంక్షేమం సమానత్వం స్వయంసమృద్ధి సాధిస్తామని తెలిపారు.

దీక్ష దివాసును జయప్రదం చేయండి

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని రేపు నుండి ఈ నెల 12 వరకు తెలంగాణ చౌరస్తా వద్ద ప్రజా పంథా ఆధ్వర్యంలో జరిగే దీక్ష దివాసును జయప్రదం చేయాలని డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. గురువారం విక్రం భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ వచ్చి 10 ఏళ్ళు పూర్తయిన సందర్భంగాప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తూ సంబరాలు చేస్తున్నారని అన్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఈ పదేళ్ల కాలంలో నిరుద్యోగం పెరిగిపోయి యువకుల ఆత్మహత్యలు, రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టాల ఊబిలో కూరకపోయి కష్టాలు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రేపటినుండి ఈనెల 12వ తారీకు వరకు జరిగే దీక్ష దివాసును ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం, పిడిఎస్యు నాయకులు సింహాద్రి, పిఒఎల్ నాయకులు వీరబాబు, నవీన్‌రెడ్డి, మల్లారెడ్డి, శైలజ పాల్గొన్నారు.

సంపూర్ణ సురక్ష హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-దేవరకొండ



సంపూర్ణ సురక్ష హెచ్ఐవీ ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలను స ద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. గురువారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, గ్రీన్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమస్త చేపట్టిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జెండా ఊపి ఎమ్మెల్యే ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. సంపూర్ణ సురక్షితం కాదు అనుకుంటే వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రిలోని ఐసిటిసి కేంద్రంలో హెచ్ఐవి పరీక్షల ఉచితంగా చేయించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో ఇది కూడా ఒకటని తెలిపారు. ప్రతి గ్రామన అవగాహన కార్యక్రమాలు,హెచ్ఐవి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటీ, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్స్ ముదవత్ జయప్రకాష్, తౌఫిక్ ఖాద్రీ, ఇలియాస్, భాస్కర్‌రెడ్డి, ప్రసన్న, తాళ్ల సురేష్, రాక్ స్టార్ రమేష్, కరాటే మాస్టర్ శ్రీను, ఖాజా, శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, హోటల్ అసోసియేషన్ సభ్యులు జీ.యాదయ్య, టీ.శ్రీను, కొండల్, తిరుపతయ్య, గ్రీన్ క్రాస్ సొసైటీ సిబ్బంది సంజీవ్ కుమార్, సిరిచందన, గౌరీ, బలరామ్, రవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

వచ్చే ఖరీఫ్ సీజన్ సందర్భంగా ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య రైతులను కోరారు. గురువారం మండలంం పరిధిలోని ద్వారకుంట, చిమిరియాల, మంగలితండా, నల్లబండగూడెం, రెడ్ల కుంట, కూచిపూడి తండా, గణపవరం, తొగర్రాయి గ్రామాలలో స్వచ్ఛందంగా నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో అనేక మార్పులు జరిగాయని, రోజురోజుకు సాగుకు ఖర్చులు పెరుగుతున్నాయని, దీంతో రైతులు అప్పులు పాలవడంతో పాటు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని తెలిపారు. రసాయన ఎరువులు పురుగు మందుల విపరీతంగా వాడుతున్నారన్నారు. దీంతో గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా బీపీ, షుగర్, కిడ్నీ సంబంధిత వ్యాధులు, అలాగే గుండె జబ్బులు క్యాన్సర్ లాంటివి చాప కింద నీళ్ల మాదిరిగా వ్యాపిస్తున్నాయని చెప్పారు. కాబట్టి ప్రతి రైతు కూడా ఈ సీజన్ నుంచే ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూసార పరిరక్షణ సహజ సిద్ధంగా ఎలా చేయాలో, అలాగే పంటల్లో ఆశించే పురుగులు తెగుళ్ల నివారణ సహజ సిద్ధంగా ఎలా నివారించుకోవాలో వివిధ రకాల కషాయాలు తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలి

నవతెలంగాణ-నాగారం

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవ వేడుకలలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి బాలు నాయక్ పిలుపునిచ్చారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం, సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అతి తక్కువగా నమోదు ఉన్న పాఠశాలపై ప్రత్యేక దృష్టిని సరించి నమోదును సరి చేయడం గుణాత్మకమైన విద్యను ప్రభుత్వ పాఠశాల ద్వారా అందించడమే దీని లక్ష్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు భాగస్వాములై విజయవంతం చేయాలని ఆదేశించారు.

దేవాలయాలతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దేవాలయాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దుపహడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్రా స్వామి, దుర్గా మహేశ్వర విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామచంద్ర, దుర్గామహేశ్వర ఆశీస్సులు ప్రతీ ఒక్కరికి కలుగాలని ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండి ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యమని, వీటిద్వారా ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా వేలాది మంది భక్తులకు మంత్రి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్త సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, ఎంపీపీ నెమ్మాది భిక్షం, మామిడి అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, సర్పంచ్లు చెన్ను శ్రీనివాసరెడ్డి, పరెడ్డి సీతారాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి గాయాలు

నవతెలంగాణ-నాగారం

బొలెరో వాహనం ఢీకొని ఒకరు గాయపడిన సంఘటన ఫణిగిరి గ్రామ శివారులో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన గంజి నరేందర్ బొలెరో వాహనంలో సూర్యాపేట నుండి తిరుమలగిరి వెళ్తున్నాడు. పనిగిరి గ్రామానికి చెందిన రావుల శంకరయ్య తన వ్యవసాయ క్షేత్రానికి గ్రామం నుండి ఎద్దుల బండి నడుపుతూ వెళ్తుతుండగా రావుల శంకరయ్యను బొలెరో వాహనదారుడు అతివేగంతో వాహనాన్ని నడుపుతూ వెనుక నుండి ఢీకొట్టడాడు. ఎద్దుల బండిపై ఉన్న రావుల శంకరయ్య కింద పడడంతో అతనికి గాయాలయ్యాయని పేర్కొన్నారు. గాయాలైన శంకరయ్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. రావుల శంకరయ్య కుమారుడు రావుల ఉదయ్ ఫిర్యాదు మేరకు వాహనదారుడు గంజి నరేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్తయ్య తెలిపారు.

అభివృద్ధికి మారుపేరు డాక్టర్ కిషోర్ కుమార్

నవతెలంగాణ- తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి ఉద్యమ నాయకుడిగా పోరాడిన నాయకుడు,తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత,నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే నాయకుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు కిషోర్ కుమార్ అని అన్నారు.అభివృద్ధికి ఆమడ దూరంలో,అరాచకాలతో, హత్యలతో, నిత్యం కొట్లాటలతో ఉన్న నియోజకవర్గాన్ని శాంతియుత వాతావరణంలోకి మార్చిన ఘనుడు కిషోర్ అని అన్నారు. బీడు భూములతో ఎడారిని తలపించే ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చిన ఘనత కిషోర్‌దే అన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలలో ఎక్కడ ఏదేవాలయ నిర్మాణానికైనా ,కార్యకర్త కైనా సహాయం చేసే మంచి మనసున్న మహారాజు అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు కావాలని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎవరు ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్ కుమార్ ను గెలిపించాలని కోరారు.

సద్దుల చెరువుకు అంతర్జాతీయ సొబుగులు

- ప్రఖ్యాత డీజైనర్లతో ప్రణాలికలు
- బోటింగ్ తో షికారు ఏర్పాట్లు
- మినీ ట్యాన్క్ బండ్ కు చేరిన టూరిజం బోట్ లు
- సద్దులచెరువు మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించిన మంత్రి జగదీశ్‌రెడ్డి,టూరిజం కార్పొరేషన్ ఎండి .మనోహర్



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని మినీ ట్యాన్క్ బండ్ సద్దుల చెరువును అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ప్రఖ్యాత డిజైనర్లతో ప్రణాళికలు రూపు దిద్దుకుంటున్నాయని ఆయన వెల్లడించారు. గురువారం ఉదయం రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ యం డి మనోహర్, మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, ఆడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ రామంజుల్ రెడ్డి లతో కలసి ఆయన స్థానిక సద్దుల చెరువు ను సందర్శించారు. మినీ ట్యాన్క్ బండ్ లో పర్యాటకుల విహారం కోసం త్వరలో బోట్ షికారును ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే టూరిజం బోట్‌లు మినీ ట్యాంక్ బండ్‌కు చేరుకున్నాయన్నారు. అంతే గాకుండా ట్యాంక్ బండ్ మధ్యలో పుట్టిన రోజు, పెళ్లి రోజు లాంటి శుభకార్యాల ఏర్పాటు కోసం మినీక్రుయిజ్ షిప్ ఫైబర్ జెట్ లను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు.దానికి తోడు ప్రత్యేకించి వాకర్స్ కోసం మెడిటేషన్ కేంద్రంతో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. దానికి తోడు చిన్నారుల కోసం సృజనాత్మకతకు అద్దం పట్టే రీతిలో క్రీడా కేంద్రాలు, అంతర్జాతీయ స్థాయికనుగుణంగా నిర్మాణాలతో పాటు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ముఖద్వారనిర్మాణాలు చేపట్ట బోతున్నట్లు వివరించారు.

వికలాంగులను విస్మరిస్తే కేసీఆర్‌ను గద్దెదించడం ఖాయం

నవతెలంగాణ -చివ్వేంల

వికలాంగులను విస్మరిస్తే తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ను గద్దె దించడం ఖాయమని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. గురువారం మండలంలోని గుంపుల గ్రామంలో ఏర్పాటు చేసిన ఆ సమితి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో వికలాంగుల మద్దతోనే "భారాస " గెలిచిన విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేసుకోవాలని ముఖ్యంగా రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే చొరవ చూపి వికలాంగుల సంఘాలతో ముఖ్యమంత్రే నేరుగా చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్, జిల్లా నాయకులు వడ్డేపల్లి విజయ్, మహిళా నాయకురాలు పావని, సంఘం నాయకులు తానుదారిపెళ్ళి నాగయ్య ,ఉడుముల పద్మ, ఉడుముల నర్సమ్మ ,ఆరె కాలమ్మ, పబ్బు వెంకటమ్మ, బోలక లింగమ్మ ,బోలక నాగలక్ష్మి, ఉడుముల ఆదయ్య తదితరులు పాల్గొన్నారు.

4 , 5, 6 తేదీల్లో రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు

నవ తెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 4, 5, 6, తేదీలలో నర్సంపేటలోఎంసీపీఐయూ భారీ ప్రదర్శన, బహిరంగ సభ,రాష్ట్ర ప్లినరి నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి ఎస్‌కె. నజీర్ లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని భీమిరెడ్డి విగ్రహం వద్ద బహిరంగసభ పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. రాష్ట్రంలో వర్గ సామాజిక జమిలి పోరాటాలను విస్తృతపరిచేందుకే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు నర్సంపేటలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4 న నర్సంపేట పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి పాత రామ్ రాజ్ టాకీస్ గ్రౌండ్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ,ఓంకార్, కేరళ ప్యానల్ స్పీకర్, ఎమ్మెల్యే కేకే రేమా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి రాములు, మన్నెమ్మ లక్ష్మమ్మ ,వెంకటమ్మ, శబరి, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

అయితగోని వెంకటయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు,పార్టీలకతీతంగా ఆయనను శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి కన్వీనర్ రామకృష్ణ, రాపోలు యాదగిరి, బుర్కల లక్ష్మయ్య, చాపల మల్లయ్య, బోడ రామలింగం, కల్మెర పెద్ద బాలయ్య, కాటగోని ముత్యాలు, ,ఏర్పుల శ్రీశైలం, ఏర్పుల అంజయ్య, మానుపాటి యాదయ్య, ఏర్పుల నరసింహ, వెంకన్న,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ -తుంగతుర్తి

మండల పరిధిలోని దేవునిగుట్ట తండాలో గురువారం ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు ద్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తులు వేకువజామునే స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు చేశారు. వేద పండితుల మంత్రోత్సవాల నడుమ విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. మూడు రోజులపాటు జరిగిన మొదటిసారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు ఈరోజీ, ఉత్సవ కమిటీ సభ్యులు భాస్కర్, అర్చకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లిని మరిచిన నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి ఒక చెయ్యి విరిగిపోయి చాలా కాలమవుతున్నా నేటికి ఆ విగ్రహానికి చెయ్యిని అమర్చడంలో అధికారులు గాని, ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు తెలిపారు. సమైక్యాంధ్రలో తెలుగు తల్లిగా నేడు తెలంగాణలో తెలంగాణ తల్లిగా అవతరించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ ఏర్పాటు అయ్యాక అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. కానీ తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి ఒక చెయ్యి విరిగిపోయి చాలా కాలమవుతున్న నేటికీ తల్లికి చెయ్యిని అమర్చడంలో విఫలమయ్యారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈనెల 2 నుండి జరగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లోనైనా తెలంగాణ విగ్రహానికి మరమ్మత్తు చేయాలని పలువు ప్రజలు కోరుతున్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరమైన ఎంతైనా ఉందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ మువ్వ రామారావు, కస్తూరి ప్రభాకర్,తెలంగాణ జేఏసీ కన్వీనర్ నారాయణరెడ్డిలు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి స్థానిక అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ జేఏసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అమరుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నారు. ప్రజాస్వామికి తెలంగాణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అమరుల ఆశయ సాధన కోసం ఉద్యమకారులు సంఘటిత ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో డేగ వీటి కుంద శ్రీను, మనోజ్, నాగయ్య, మాలోత్ దశరథ నాయక్, రామయ్య, తెలంగాణ హఫీజ్,చేగోండి మురళి యాదవ్, జ్వాలా వెంకటేశ్వర్లు, సుదర్శన్, వెంకన్న, మారం శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన గురువారం గ్రామ శివారులో గల కామినేని ఆసుపత్రి జాతీయ రహదారి 65 చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలుతూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి మండలంలోని నామవరం గ్రామానికి చెందిన ఆకెళ్ళ లక్ష్మి కళ్యాణి(46) బుధవారం రాత్రి హైదరాబాద్ నుండి బయలుదేరి సొంత గ్రామానికి టీఎస్08 యూడీ6724 నెంబరు గల టాటా ఎ.సి వాహనంలో క్యాబిన్ ముందు బాగంలో.కుర్చొని వెళ్ళుచుండగా, గురువారం నార్కట్‌పల్లి గ్రామ శివారు కామనేని సమీపానికి చేరుకోగానే జాతీయ రహదారి 65 పై, టాటా ఏసీ డ్రైవర్ అతివేగంగా వెనుక నుండి ఢీకొట్టాడు. వాహనంలో కూర్చున్న ఆళ్ళ లక్ష్మీ కళ్యాని అక్కడికక్కడే చనిపోయింది. మృతురాలు కూతురు పాలపర్తి రాజలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేస్తున్నట్టు తెలిపారు.